అక్షరాస్యతే అభివృద్ధికి తొలిమెట్టు

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి):

అక్షరాస్యతే అభివృద్ధికి తొలిమెట్టు అని, విద్యతోనే ప్రతి ఒక్కరిలో చైతన్యం వస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దేవసహాయం అన్నారు.సెప్టెంబర్ 1 నుంచి 14 వరకు అక్షరాస్యత పక్షోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ (బి) పాఠశాలలో విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జెడ్పీహెచ్ఎస్ నుంచి ప్రారంభమైన ర్యాలీ శ్రీపురం చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం మీదుగా పట్టణ ప్రధాన వీధుల్లో కొనసాగింది. విద్యార్థులు అక్షరాస్యతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కురుమయ్య, ఇన్‌చార్జి హెచ్ఎం తిరుపతయ్య, ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ జగదీశ్వర్ రెడ్డి, వయోజన విద్య జిల్లా ఇన్‌చార్జి సందీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో శాశ్వత ఆరోగ్యం

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 08 (వుదయం బ్యూరో):

ఫిజియోథెరపీతో శాశ్వత ఆరోగ్యం సాధ్యమని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ అన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పట్టణానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సుమంత్ ను శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు.అనంతరం రాధాకృష్ణమాట్లాడుతూ ఆధునిక జీవనశైలి, గంటల తరబడి సెల్ ఫోన్, కంప్యూటర్ వాడకం, శారీరక శ్రమ లేమి కారణంగా 20 ఏళ్ల వయసు నుండే యువత నడుము నొప్పి, మెడ నొప్పి, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారని, అలాంటి వారికి మందులు, సర్జరీలు లేకుండా ఫిజియోథెరపీ వ్యాయామాలతోనే శాశ్వత ఉపశమనం కల్పించవచ్చని అన్నారు. నాగర్ కర్నూల్ ప్రజలకు డాక్టర్ సుమంత్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని, సరైన భంగిమలో కూర్చోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ కైలాష్ జవర్, షిరిడీ సాయి పారామెడికల్ కళాశాల సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జమ్ములమ్మ కల్యాణోత్సవం

గద్వాల సెప్టెంబర్ 08 (వుదయం కరస్పాండెంట్)

నడిగడ్డ ప్రజల కొంగుబంగారంగా, ఇలవేల్పుగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి 6వ వార్షిక కల్యాణ మహోత్సవం జమ్మిచేడు దేవాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా శ్రీ జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కల్యాణాన్ని వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కల్యాణ మహోత్సవానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, శ్రీమతి బండ్ల జ్యోతి దంపతులు, ఎమ్మెల్యే తనయుడు దంపతులు హాజరయ్యారు. ఆలయ ఈఓ, వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్ర మాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఆశీస్సులు పొందారు. మార్మోగిన వేద మంత్రాలు.. పులకించిన భక్తజనం పచ్చటి పందిరిలో వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మవారి కల్యాణ వేడుక భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రాలు మార్మోగడంతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది. కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే దంపతులు, వారి తనయుడు దంపతులను ఆలయ ఈఓ శాలువాలతో ఘనంగా సత్కరించారు. జమ్ములమ్మ ఆలయానికి మహర్దశ తీసుకొస్తాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. నడిగడ్డ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన జమ్ములమ్మ అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివ స్తున్నారని చెప్పారు. భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్న నేపథ్యంలో వారికి అవసర మైన మౌలిక వసతులను మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. జమ్ము లమ్మ అమ్మవారి ఆలయాన్ని భవిష్యత్తులో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. జాతర, కల్యాణోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందిఅమ్మవారి కరుణాకటాక్షాలతో నడిగడ్డ ప్రాంతంలో రైతులకు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రైతులు పండిం చిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించి వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు. అదేవిధంగా వ్యాపార, విద్యా, వైద్య రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ వేయాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని జమ్ములమ్మ అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించామని తెలిపారు.ఆలయ అభివృద్ధికి అండగా ఉంటాజమ్ములమ్మ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాల్గొన్న ప్రముఖులు కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ సరోజమ్మ రమేష్‌నాయుడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ శంకర్, జిల్లా సర్పం చుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ చైర్మన్లు సతీష్, బోయ వెంకటరాములు, కౌన్సిలర్లు లత, వంట భాస్కర్, వేదవతి వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ మురళి, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లను వెంటనే నిలిపివేయాలి

మెదక్ జిల్లా వుదయం

ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో మెదక్ జిల్లాలో ఉపాధ్యాయులను DEO గారు ఇష్టానుసారంగా మండలాలు దాటి కోరిన స్థానాలను కేటాయిస్తూ నిబంధనలను విరుద్ధంగా సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేశారు. ఇది పూర్తిగా ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకమైన చర్యగా టి ఆర్ టి ఎఫ్(TRTF) భావిస్తుంది.

ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను ఖరారు చేస్తూ GO Ms No25 ను విడుదల చేయడం జరిగింది . ఏ జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయదలచినా, సంబంధిత జిల్లాల DEO గారు తప్పకుండా GO. Ms No. నెంబర్ 25 అనుసరించి చేయాలి. కానీ మెదక్ జిల్లాలో DEO గారు మాత్రం ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా వారికి నచ్చిన స్థానాలను కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది . TRTF సంఘ పక్షాన వారిని వివరణ కోరగా మీకు నచ్చింది చేసుకోండి అవసరమైతే ధర్నా కూడా చేసుకోవచ్చు అని DEO గారు చెప్పడం వారి నిరంకుశత్వానికి నిదర్శనంగా కనబడుతుంది. ఈ అక్రమ డిప్యూటేషన్లను మరియు డీఈఓ గారి దురుసు ప్రవర్తనను TRTF(తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్) పూర్తిగా ఖండిస్తుంది. వెంటనే అక్రమ సర్దుబాటు నిలిపివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియచేస్తున్నాం. సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. సర్దుబాటు ఉత్తర్వులను మరోసారి పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగినటువంటి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలిపివేయాలి అని చెప్పి జిల్లా DRO గారి ద్వారా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు M ప్రణీత్ కుమార్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి ఐలయ్య నాయకులు మల్లేశం లు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు.. 420 హామీలు అమలు చేయాలి

*** అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణుల వినతిపత్రం**

*** కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం.. బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్**

సంగారెడ్డి వుదయం

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచనల మేరకు పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరుపై ఆగ్రహం అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వం, పోలీసు అధికారులు వ్యవహరించిన తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి వచ్చిన ప్రజాప్రతినిధులపై నిర్బంధాలు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కులను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని అన్నారు.కేసీఆర్‌పై వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్యపల్లి శంకర్, వేముల వీరేశం చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సంబంధిత ఎమ్మెల్యేలపై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.ఈ మేరకు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.రోడ్డుపై బైఠాయించి నిరసన.. నాయకుల అరెస్ట్అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. "ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.. 420 హామీలు నెరవేర్చాలి", "కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.చింతా సాయినాథ్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు .ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల పక్షాన ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాలను అణచివేయలేరని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నించినందుకు అరెస్టులు చేయడం కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, హకీమ్, విజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, చింతా సాయినాథ్, మందుల వరలక్ష్మి, డాక్టర్ శ్రీహరి, నాగరాజు గౌడ్, యువజన నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్, వేణుగోపాలస్వామితో పాటు పెద్ద ఎత్తున యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది

బిజినపల్లి, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ ప్రభుత్వం మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్యక్రమమే ఆరోగ్య మహిళా కార్యక్రమమని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక అన్నారు.ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల కోసం కేటాయించారని, మెరుగైన వైద్యం అవసరమైన వారిని రిఫరల్ ద్వారా పై ఆసుపత్రులకు పంపిస్తున్నామని తెలిపారు. మహిళల సంతానోత్పత్తి, లైంగిక ఆరోగ్య సమస్యలు, హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, మానసిక సమస్యలు, మధుమేహం, అధిక రక్తపోటు, ఆస్టియోపోరోసిస్, నెలసరి సమస్యలు వంటి వాటిపై ఈ కార్యక్రమంలో పరీక్షలు, అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.మహిళ ఆరోగ్యమే ఆరోగ్యకర సమాజానికి పునాది అని, శారీరకంగా, మానసికంగా, సామాజికంగా పరిపూర్ణంగా ఉండే స్థితినే సంపూర్ణ ఆరోగ్యం అంటారని అన్నారు. ప్రతి మహిళ పౌష్టికాహారం, తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, తృణధాన్యాలు, తగినంత నీరు తీసుకోవాలని, రోజూ శారీరక శ్రమ, వ్యాయామం చేయాలని, కనీసం 7 నుంచి 8 గంటలు ప్రశాంత నిద్ర పోవాలని సూచించారు. ఒత్తిడిని తగ్గించుకుంటూ సానుకూల ధోరణితో ఉండాలన్నారు.

మహిళలు ఇంటి పనుల్లో పడి ఆరోగ్యకర అలవాట్లను పక్కన పెడుతున్నారని, దీనివల్ల సమస్యలు చుట్టుముడుతున్నాయని, స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ప్రతి మంగళవారం జరిగే ఆరోగ్య మహిళా కార్యక్రమానికి 50 నుంచి 100 మంది వరకు వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, వారికి అవగాహన కల్పిస్తూ తెలంగాణ టీహబ్ ద్వారా రక్తం, మూత్రం తదితర పరీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్యకర సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

-జిల్లాలో 255 ఖాళీలు.. మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు

-సెప్టెంబర్ 7 నుంచి 21 వరకు దరఖాస్తుల స్వీకరణ

5 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో పోస్టులు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

జిల్లాలోని ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయాల పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అచంపేట, బల్మూరు, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 255 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.అందులో 148 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 107 అంగన్వాడీ ఆయా పోస్టులు ఉన్నాయి. ప్రాజెక్టుల వారీగా అచంపేటలో 77, బల్మూరులో 64, కల్వకుర్తిలో 38, కొల్లాపూర్‌లో 34, నాగర్‌కర్నూల్‌లో 42 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.అర్హులైన మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ 7 నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం కోసం మహిళా, శిశు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ wdcw.tg.nic.in ను సందర్శించాలని అధికారులు సూచించారు.

నాలుగేళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ కోసం రైతుల పడిగాపులు

*** డీడీలు చెల్లించినా పట్టించుకోని అధికారులు - ఎండిపోతున్న పంటలు**

అచ్చంపేట సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

ట్రాన్స్‌ఫార్మర్ కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం బీకే లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న తమకు విద్యుత్ సౌకర్యం లేక పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఆరుగురు రైతులు డీడీలు చెల్లించినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించలేదని ఆరోపించారు. విద్యుత్ శాఖ అధికారులతో పాటు సంబంధిత కాంట్రాక్టర్ చుట్టూ నాలుగేళ్లుగా తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు.ఈ క్రమంలో మంగళవారం బాధిత రైతులు బొంత శ్రీశైలం, బొంత ఆంజనేయులు, బక్క బాలయ్య, చారకొండ వెంకటేశ్వర్లు, బొంత ఆదినారాయణ, చారకొండ బాలయ్యలు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ట్రాన్స్‌ఫార్మర్ ను వెంటనే ఏర్పాటు చేసి పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

రాజీ మార్గమే.. రాజమార్గం!

గద్వాల, సెప్టెంబర్ 08 (వుదయం కరస్పాండెంట్)

క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని, అనవసర వివాదాలకు ముగింపు పలికేందుకు జాతీయ లోక్ అదాలత్ చక్కటి అవకాశమని జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ అన్నారు. సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న, ఇరువర్గాల పరస్పర అంగీకారంతో రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఎస్పీ తెలిపారు. అనవసర గొడవలకు వెళ్లి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోవద్దని సూచించారు.రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ముఖ్యమైనవి:క్రిమినల్ కంపౌండబుల్ కేసులుసివిల్ తగాదాలుఆస్తి విభజన కేసులుకుటుంబపరమైన వివాదాలువైవాహిక జీవితం సంబంధిత కేసులుబ్యాంకు రికవరీ కేసులువిద్యుత్ చౌర్యం కేసులుచెక్ బౌన్స్ కేసులుకాని స్టేబుల్ నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం, సమయ ఆదా, అనవసర న్యాయపరమైన ఖర్చుల తగ్గింపు వంటి ప్రయోజనాలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు."రాజీ మార్గమే.. రాజమార్గం" అనే సందేశంతో సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

*** ప్రభుత్వం వెంటనే పెండింగ్ డిమాండ్లు పరిష్కరించాలి : టీజీఈఆజేఏసీ**

అక్బర్ పేట-భూంపల్లి, సెప్టెంబర్ 8, వుదయం :

టీజీఈఆజేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్ ను మంగళవారం అక్బర్ పేటభూంపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరు ప్రధాన డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. జులై 2023 నుండి రావాల్సిన పీఆర్సీని, పెండింగ్ లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.2004 సెప్టెంబర్ 1 కంటే ముందు నోటిఫికేషన్ వచ్చి సాంకేతిక కారణాల వల్ల ఆ తర్వాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, ఆరోగ్య కార్డులు అన్ని ఆసుపత్రుల్లో అమలయ్యేలా చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలరాజు, సుమతి, శివప్రసాద్, స్వామి, ఉపాధ్యాయ సంఘం నాయకులు ర్యాకం మల్లేశం, గూడూరి శివాజీ, పెరుమాండ్ల శ్రీనివాస్, ఎం. బాలకృష్ణ, పి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమగ్ర సమాజ అభివృద్ధి

వనపర్తి సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి)

అక్షరాస్యతతోనే సమాజ అభివృద్ధి - ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలి: అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వనపర్తి పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అక్షరాస్యత ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యత ప్రతి వ్యక్తి జీవితంలో వెలుగులు నింపడంతో పాటు కుటుంబ, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.సమాజంలో అక్షరాస్యత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమ

కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి

500 మంది మహిళలతో బీఆర్ఎస్ భారీ నిరసన

వేములవాడ, సెప్టెంబరు 08 (వుదయం ప్రతినిధి) :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. కాంగ్రెస్ పాలనకు ప్రజలే చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు.ప్రజా సమస్యలను ప్రశ్నించేందుకు,ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు నల్లచొక్కాలతో అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు గర్హనీయమన్నారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు,500 మంది మహిళలతో ర్యాలీ: ఘటనకు నిరసనగా వేములవాడలో సుమారు 500 మంది మహిళలతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లు, పట్టణ పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులతో కలిసి పద్మశాలి భవన్ నుంచి మెయిన్‌రోడ్, ఆలయ పురవీధుల మీదుగా ర్యాలీ సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపితే అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. ప్రజల గొంతును ఎవరూ అణచివేయలేరన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ప్రజల పక్షాన మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారని చల్మెడ స్పష్టం చేశారు. ర్యాలీలో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజి సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు,గోలి మహేష్, నాయకులు మాదాడి గజనందరావు,గూడూరు మధు, కందుల క్రాంతికుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- **అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**
- **ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి.. ఓవర్‌లోడ్‌కు అనుమతించవద్దు**
- **ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లులకు మ్యాపింగ్, రవాణా, హమాలీలు, గోదాముల లభ్యత, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, నాణ్యత ధ్రువీకరణ, బోనస్, చెల్లింపులు, ఏఐ సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ధాన్యం రవాణాకు ఏర్పాటు చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వాహనం కదలికలను క్రమం తప్పకుండా ట్రాక్ చేయాలని, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రవాణా అవసరాల కోసం మాత్రమే ఆ వాహనాలను వినియోగించాలని ఆదేశించారు. వాహనాలను ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ధాన్యం రవాణా చేసే వాహనాల్లో అధిక లోడును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని, నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సీజన్‌లో హమాలీల సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ప్రతి రైస్ మిల్లుకు అవసరమైన సంఖ్యలో హమాలీలను ముందుగానే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి, లోడింగ్, అన్‌లోడింగ్ తదితర ప్రక్రియలకు అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మాయిశ్చర్ మీటర్లు, ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లోని తూకం యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో మెట్రాలజీ శాఖ అధికారులు ముందుగానే తనిఖీ చేసి ధ్రువీకరించాలని ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రతిపాదించాలని సూచించారు. ప్రతిపాదించిన ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించి, కొనుగోలు కేంద్రాల వారీగా మిల్లులకు అవసరమైన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కేటాయింపులకు సంబంధించి మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసారి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగించనున్నామని, కొనుగోలు కేంద్రాల నుంచి అప్‌లోడ్ చేసే ఫొటోలు, వివరాలను సాంకేతికత ద్వారా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. పాత ఫొటోలను అప్‌లోడ్ చేసి ప్రస్తుత పరిస్థితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసినా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తాజా ఫొటోలు, వివరాలను మాత్రమే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు,

ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత సీజన్‌లో చెల్లింపులకు సంబంధించి కొన్ని సమస్యలు ఎదురైనందున, ఈ సీజన్‌లో అవి పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఈ

సీజన్ ధాన్యం నిల్వకు కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల గోదాం స్థలాన్ని ముందుగానే గుర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న గోదాముల స్థలాన్ని కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు కేటాయించకూడదని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాం సామర్థ్యాన్ని ముందుగానే గుర్తించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 1, 2026న గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించనున్నారని తెలిపారు. అదే రోజు నుంచి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కానున్నందున జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచే పనిచేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలోజిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, రవాణా కాంట్రాక్టర్లు , సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమీపంలో మురికి గుంత.. చిన్నారుల ఆరోగ్యంపై ఆందోళన

ముత్తారం సెప్టెంబర్ 08(వుదయం ప్రతినిధి):

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం సమీపంలో ఏర్పడిన మురికి గుంత చిన్నారుల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధికి అధికార అండదండలు ఉండటంతో తన ఇంటి పరిసర ప్రాంతం నుంచి మురుగు నీటిని బహిరంగంగా వదులుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.దీంతో అంగన్వాడీ పాఠశాల సమీపంలో మురికి నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు పెరిగే పరిస్థితి నెలకొంది.అంగన్వాడీ కేంద్రంలో రోజూ చిన్నారులు ఉండే విషయం తెలిసినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.మురుగు నీటి వల్ల డెంగ్యూ,మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,ముఖ్యంగా పసిపిల్లలు రోగాల బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.సమస్య తీవ్రతను గుర్తించి మురికి గుంతను వెంటనే తొలగించి మురుగు నీటి పారుదల కోసం శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఏదైనా అంటువ్యాధులు ప్రబలితే దానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు.గ్రామంలోని చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
- **యూపీహెచ్‌సీ ఏఎన్ఎంలకు ట్యాబ్‌ల పంపిణీ చేసిన కలెక్టర్**

పెద్దపల్లి, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యూపీహెచ్‌సీ)లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లాలోని యూపీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మంగళవారం సమగ్ర జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ ఆన్‌లైన్ కార్యక్రమాలు, సేవల వివరాలు, గర్భిణీల నమోదు, టీకాల వివరాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాల పురోగతి తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఈ ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలును వేగవంతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు సేకరించే ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. డేటా నమోదులో వేగంతో పాటు ఖచ్చితత్వానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు, టీకాల కార్యక్రమాలు, కుటుంబ సంక్షేమం, ప్రజారోగ్య కార్యక్రమాలు తదితర సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వై. పవిత్ర, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, యూపీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, తదితరులు, పాల్గొన్నారు.

ఎలిగేడు మండల యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం!

పెద్దపల్లి సెప్టెంబరు 08 (వుదయం ప్రతినిధి)

ఈరోజు అఖిలభారత యాదవ మహాసభ పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్ గారు మరియు జాతీయ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గంట రాములు యాదవ్ గారు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పెగడ రమేష్ యాదవ్ గారు వివిధ మండలాల సర్పంచులు మరియు ఎలిగేడు మండల సర్పంచులు అన్ని గ్రామాల కుల బాంధవుల సమక్షంలో నిర్వహించినటువంటి ఎలిగేడు మండల అఖిల భారత యాదవ ఎలిగేడు మండల కమిటీ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలు అధ్యక్షులు మారం కొమురయ్య యాదవ్ దూళికట్ట ఉపాధ్యక్షులు బోయిని సతీష్ ఎలిగేడు చందన వేణి నరేష్ రావులపల్లి మారం మల్లేష్ దూళికట్ట ప్రధాన కార్యదర్శిగా జక్కుల దేవేందర్ శివ పల్లి కార్యదర్శులుగా చౌదరి తిరుపతి దూళికట్ట బాబు సమ్మయ్య ఎలిగాడు తంగెళ్ల శ్రీనివాస్ నరసాపూర్ మెండ ఐలయ్య దూలికట్ట మదరవేణి శ్రీనివాస్ నర్సాపూర్ కోశాధికారిగా మారం సతీష్ ముప్పిరి తోట కార్యవర్గ సభ్యులుగా మండల తిరుపతి ఎలిగేడు సదన వేణి తిరుపతి ముప్పిరి తోట బండి కొమురయ్య రాములపల్లి యూత్ అధ్యక్షులుగా మదరవేణి రాకేష్ నర్సాపూర్ ఉపాధ్యక్షులుగా నక్క కార్తీక్ నారాయణ పల్లి గార్లను ఈరోజు ఎలిగేడు మండలంలో అఖిల భారత యాదవ నాయకులు కుల బాంధవులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

తాతా మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసన కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

రామడుగు,సెప్టెంబర్08(వుద యంప్రతినిధి)

తెలంగాణ శాసనసభ గౌరవాన్ని, గౌరవ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి ప్రతిష్ఠను కించపరిచే విధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా MLC తాతా మధు బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.అనంతరం MLC తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామడుగు మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసునమోదైందిచేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కడే శంకర్ యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్, సర్పంచులు. గుమ్మడి మల్లేష్, మొయిజ్, నునుగొండ అశోక్ మనీష్, బాల గౌడ్, బద్దం లక్ష్మారెడ్డి, సిరికొండ రాజు ఎలుక పెల్లి లచ్చయ్య, జక్కుల బాబు, శేఖర్, కత్తి మధు, ఈశ్వర్, భువన్ గౌడ్, స్వామి, దిలీప్, అనిల్, శీను, రాజు, రాజేందర్, జబ్బార్,కనకయ్య, రామ్ రెడ్డి, మాధవరెడ్డి,ఎల్లయ్య,తడగొండ లక్ష్మణ్, హనుమంతు, నర్సింగ్ బాబు, మల్లేశం, రవి, పోచయ్య, వెంకటేష్ మాణిక్యం, మార్కెట్ కమిటీ పాలకవర్గం, సింగిల్ విండో పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతిలు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వానికి 'చావు డప్పు' నిరసన

పెద్దపల్లి సెప్టెంబరు 08 (వుదయం ప్రతినిధి)

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట భారతీయ జనతా యువమోర్చా నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ర్యాలీ'చావు డప్పు' నిరసన మరియు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేయడం జరిగినది. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువమోర్చా నాయకులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. యువమోర్చా నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ 'చావు డప్పు' కొట్టి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నప్పటికీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యువమోర్చా నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత విద్యపై ప్రభావం పడకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, ఒల్లే తిరుపతి,ఈర్ల శంకర్, కావేటి రాజగోపాల్, bjym రాష్ట్ర నాయకులు ఉప్పు కిరణ్ రాజమహంత,పట్టణ ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్ బోలవేన సురేందర్, గాదాసి సతీష్, బొడ్డుపల్లి కుమార్, సబ్బు మల్లయ్య, పడాల శ్రీనివాస్ గౌడ్ వీరేశం గౌడ్ గడ్డం అనిల్, సుంకనపల్లి ఆంజనేయులు ఇంజపురి సోనీ పెద్దపల్లి యువమోర్చా నాయకులు కుశానపల్లి మధుకరన్ కుక్క అంజి, పెద్దపల్లి మండల యువమోర్చా అధ్యక్షులు రెడ్ల వేణు కాల్వ శ్రీరాంపూర్ మండల యువమోర్చా అధ్యక్షులు దిలీప్ ఓదెల యువమోర్చా నాయకులు శాతల్లా కుమార్ సిలారపు మహేష్ కలవెల్లి నవీన్ ,మందదేవరాజ్ పంది సాయి కుమార్ ,నూతి విరాట్ తుడి అఖిల్, లక్ష్మణ్ అఖిల్ ,తిప్పని నరేశ్ భాకం రాజు పూరెల్ల అభి ఓర్పుల రాజేశ్,హరీష్, నరేశ్, కళ్యాణ్,గుమ్మడి నరేష్ ,మోధుంపల్లి కళ్యాణ్, శంబోజు కల్యాణ్,కుందేళ్ళ శ్రీనివాస్,సంఘం వంశీ,జెట్టి రాకేష్,అలవేని జశ్వంత్, సంగం అభిషేక్,పుల్ల పరుశురాం, జాజి రాకేష్,వినోద్, హరీష్, పవన్, సందీప్, సుశాంత్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

స్పీకర్ పట్ల అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ తాత మధు ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ తాత మధు చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన సభ గౌరవాన్ని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పదవి ప్రతిష్టతను కించపరిచే విధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వాక్యాలు అవమానకరమైన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన చేపట్టడం జరిగిందన్నారు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను పక్కదో పటిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు పటిష్ఠ భద్రత!

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

వేములవాడ సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి) :

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కోరారు. వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్‌హాల్‌లో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.గత ఏడాది నిమజ్జనం సందర్భంగా జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించారని, నిబంధనలు ఉల్లంఘించి ఇబ్బందులకు కారణమైన వారిపై 8 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు, అలాగే జిల్లాలోని ప్రతి గణేశ్ మండప నిర్వాహకుడు 'గణేశ్ పోర్టల్–2026'లో మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రజా రవాణా, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని మండపాలను జియో ట్యాగింగ్ చేసి టీజీ–కాప్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు.

దళిత వ్యతిరేకి కల్వకుంట్ల కుటుంబం

విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్వకుంట్ల కుటుంబం దళితుల వ్యతిరేకులని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు సోమవారం హైదరాబాదు లో ఎమ్మెల్సీ తాతా మధు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణ

శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో అభిలాష్ బర్త్‌డే వేడుకలు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):
ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పీఆర్వో వోదెల అభిలాష్ జన్మదిన వేడుకలు మంగళవారం మావలలోని శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిలాష్‌కు తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిలాష్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మావల మండల అధ్యక్షుడు కుదురుపాక సురేష్, మోసిన్, కమ్మరుద్దీన్, అజీజ్, అలీమ్, ఇమ్రాన్, వినయ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

FPO సభ్యులకు ఈక్విటీ గ్రాంట్ సర్టిఫికెట్ల పంపిణీ

- తొలి విడతలో 303 మంది రైతులకు గ్రాంట్
- ప్రస్తుతం 520 మంది రైతులతో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు
- 750 మంది సభ్యుల లక్ష్య సాధనకు కృషి

నాగిరెడ్డిపేట,వుదయం
తాండూర్ కిచ్చన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో FPO (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) సభ్యులకు ఈక్విటీ గ్రాంట్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, FPOలో తొలి విడతగా రూ.2,000 చెల్లించి సభ్యత్వం పొందిన రైతులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈక్విటీ గ్రాంట్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి మాట్లాడుతూ.. తాండూర్ కిచ్చన్నపేట FPOలో మొత్తం 750 మంది రైతులకు సభ్యత్వం కల్పించే అవకాశం ఉందన్నారు. తొలి విడతలో 303 మంది రైతులు సభ్యులుగా చేరగా, వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈక్విటీ గ్రాంట్ మంజూరైందని తెలిపారు. ప్రస్తుతం FPO సభ్యత్వ నమోదు కొనసాగుతోందని, ఇప్పటివరకు మొత్తం 520 మంది రైతులు సభ్యత్వం పొందారని వెల్లడించారు.త్వరలోనే నిర్దేశించిన 750 మంది సభ్యుల లక్ష్యాన్ని చేరుకుని, FPO ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆకిడి గంగారెడ్డి తెలిపారు. సభ్యత్వం పొందేందుకు ఆసక్తి ఉన్న రైతులు సంఘ సిబ్బందిని సంప్రదించి FPOలో సభ్యులుగా చేరాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మురళి, సొసైటీ డైరెక్టర్లు రామావత్ హనుమా నాయక్, బన్సీ, కిషన్,సొసైటీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల అరెస్టులు సరికాదు సీఐటీయూ సీనియర్ నాయకులు బుచ్చయ్య

జన్నారం, సెప్టెంబర్ 8 (వుదయం విలేఖరి)
ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రోజున హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ఆశా వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేయడం న్యాయం కాదని సీఐటీయూ సీనియర్ నాయకులు కూకటికారు బుచ్చయ్య ఖండించారు. ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులని, నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస గ్యారంటీ ఫిక్స్‌డ్ వేతనం కూడా ప్రభుత్వం నిర్ణయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీలు ఇచ్చి ఇంత కాలం గడిచినా ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు.కామ్రేడ్ నీరజ మాట్లాడుతూ యాభై లక్షల ఇన్సూరెన్స్, 50,000 మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదని,పిఆర్సీ ఏరియాస్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాలు తరబడి పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన ఆశా వర్కర్లలో శైలజ, లక్ష్మి,రాజేశ్వరి,వజ్రమాల, కళావతి, గంగామణి,సుజాత, రమ,సునీత, శైలజ,భూమక్క,సూర్య ఉన్నారు.

సంత్‌ల సందేశాలే సమాజానికి మార్గదర్శకం

- ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):
సంత్‌ల సందేశాలు సమాజానికి వెలుగుబాట చూపడమే కాకుండా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, సన్మార్గంలో నడిపిస్తాయని ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గుడిహత్నూర్ మండలం కొల్లారి గ్రామంలోని సాధనా కుటీలో గణేశ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తపోపూర్తి అనుష్ఠాన్ ఏవం సంత్ సమ్మేళన్ సమారోహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవన విధానంలో ప్రతి ఒక్కరూ వివిధ రకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని, ఆధ్యాత్మిక చింతన మనసుకు ప్రశాంతతను అందించడంతో పాటు సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తుందని అన్నారు. యువత ఆధునికతను అందిపుచ్చుకుంటూనే ఆధ్యాత్మిక విలువలను కూడా జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యజ్ఞ హోమం, సాధు సంతుల ఆగమనం, దుర్గాదేవి మందిరం నుంచి సాధనా కుటీకి నిర్వహించిన ప్రయాణం, సద్గురువుల ఆశీస్సులు, ఆశీర్వచన కార్యక్రమాల్లో శ్రీకాంత్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం మహాప్రసాద వితరణలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణేశ్ మహారాజ్‌తో పాటు శేఖర్ మహారాజ్ (పురాదేవి), రామ్‌సింగ్ మహారాజ్ (అందుటాండ), గిరి మహారాజ్, గంగేశ్వర్ మహారాజ్, శివ చైతన్య మహారాజ్, యశ్వంత్ మహారాజ్, ప్రేమ్‌సింగ్ మహారాజ్, రామ్‌కిషన్ యోగి, గాజు అయ్యగారు, బాలాజీ మహారాజ్, ముండే అమృత్, శ్యామ్ తదితర పూజ్య సంత్ మహాశయులు, సాధువులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి తరలివచ్చిన భక్తులు, గ్రామస్థులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

- బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ డిమాండ్

ఆదిలాబాద్, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):
రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, హేయమైన వ్యాఖ్యలను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ తీవ్రంగా ఖండించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించడం యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని, మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన మండిపడ్డారు.
మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆడే గజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ సమాజంలో దళితులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం కల్పిస్తూ వస్తోందన్నారు. ఒక దళిత బిడ్డను శాసనసభ స్పీకర్ స్థాయిలో కూర్చోబెట్టడాన్ని ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాతా మధు వ్యాఖ్యలు ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్నవి మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థను, దళిత సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో దళితులకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు మరిచిపోకముందే, మరోసారి వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఆడే గజేందర్ అన్నారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ రక్షణ కవచంలా నిలుస్తుందని స్పష్టం చేశారు.
తాతా మధు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తక్షణమే స్పందించి తెలంగాణ సమాజానికి, దళిత వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆడే గజేందర్ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దళితుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆయనను సభ నుంచి సస్పెండ్ చేసి ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు.దళిత సమాజానికి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని, బోథ్ నియోజకవర్గంలో దళితుల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ఆడే గజేందర్ హెచ్చరించారు.

ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికల ప్రచారంలో జన్నారం ఎన్ఎస్యూఐ నాయకులు

జన్నారం,సెప్టెంబర్ 8 (వుదయం విలేఖరి)
ఢిల్లీ యూనివర్సిటీలో జరుగుతున్న స్టూడెంట్ యూనియన్ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా ఎన్ఎస్యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాకర్ ఎన్ఎస్యూఐ రాష్ట్ర నాయకులు సోహెల్ షా మరియు వాళ్ళ బృందం కలిశారు.ఈ సందర్భంగా ఆయనతో ఎన్ఎస్యూఐ బలోపేతం గురించి చర్చించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్ఎస్యూఐ బలోపేతం కోసం పూర్తి కృషి చేస్తామని జాతీయ అధ్యక్షుడికి తెలిపారు.ఇందులో భాగంగా ఎన్ఎస్యూఐ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు జన్నారం నుండి ఢిల్లీకి వెళ్లి ఈ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదు

జన్నారం,సెప్టెంబర్ 8 (వుదయం విలేఖరి)
బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదంటు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.సోమవారం తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై జరిగిన దాడిని నిరసిస్తూ, ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు జన్నారం మండలానికి చెందిన ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కూడా హరించే విధంగా ముందస్తు అరెస్టులు చేయడం సరైన చర్య కాదని, అరెస్టులతో బీఆర్ఎస్ నాయకుల గొంతులను అణచలేరని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరాలను ఆపలేరని వారు పేర్కొన్నారు.అరెస్టయిన వారిలో పేరం శ్రీనివాస్,సుతారి వినయ్ కుమార్,ఫజల్ ఖాన్,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,జాడి గంగాధర్,ప్రేమ్ సాగర్,శ్రీనివాస్ గౌడ్, యువ నాయకులు బాధవత్ సాయికిర

ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలి

జన్నారం, సెప్టెంబర్ 8 (వుదయం విలేఖరి)
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.అసెంబ్లీ స్పీకర్ పై సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఖానాపూర్ ఏమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై వారు బైఠాయించి రాస్తారోకో చేశారు.పోలీసులు వచ్చి వారికి నచ్చజెప్పినా కూడా వినకపోవడంతో కొంతసేపు వారి మధ్య వాగ్వివాదాం చోటుచేసుకుంది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటేనే దళిత వ్యతిరేక పార్టీ అని, దళితులు ఉన్నత పదవుల్లో ఉంటే దొరల కండ్లు మండుతున్నాయని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజానికి సిగ్గుచేటని, వెంటనే కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, ఏమ్మెల్సీ ని పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మభూమేష్,ఏఎంసీ వైస్ చైర్మన్ ఫసీఉల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముజాఫర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇంద్రయ్య,ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు రియాజుద్దీన్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుదిరే వెంకన్న, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి హేమంత్ చారి,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొర్రె మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు దాముక కరుణాకర్, ముత్యం సతీష్, దూమల్ల రమేష్, మచ్చ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌పై వ్యాఖ్యలను ఖండిస్తూ పటాన్‌చెరులో కాంగ్రెస్ నిరసన

బీఆర్ఎస్ ఎమ్మెల్సీని తక్షణమే సస్పెండ్ చేయాలి: కాట సుధా శ్రీనివాస్ గౌడ్
***పటాన్‌చెరు: సెప్టెంబర్ 8 వుదయం .**
దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన అహంకారపూరిత, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు *కాట సుధా శ్రీనివాస్ గౌడ్* ఆధ్వర్యంలో పటాన్‌చెరులో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు డివిజన్‌లోని గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వైఖరిని ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ప్రజాప్రతినిధులు హుందాతనంతో వ్యవహరిస్తూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని సూచించారు. దళిత స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ పదవులకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు గౌరవం ఉండేలా ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,

యువజన, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ సింగరేణి కార్మికుడి ఇంట్లో దొంగతనం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 08 (వుదయం న్యూస్)
మున్సిపాలిటీ లోని ఆంధ్ర బోర్ కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డ్ సింగరేణి కార్మికుడు దుంపటి లక్ష్మీ రాజం ఇంట్లో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. స్థానిక కాలనీవాసులు తెలిపిన రాత్రి దొంగలు లక్ష్మీరాజం ఇంట్లో చేరబడి బీరువా పగలగొట్టి బీరువాలో ఉన్న 12వేల నగదు తో పాటు పావుతులం బంగారం దొంగలించారు.
ఈ విషయంపై స్థానిక ఎస్సై గోపతి సురేష్ ని వివరణ కోరగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆగి ఉన్న ఫార్చునర్ కార్ ను బైక్ ఢీకొట్టడంతో యువకుని మృతి..

.పటాన్ చెరువు రోడ్డుపై బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్స్ ఎదురుగా ప్రమాదం..
శంకర్ పల్లి సెప్టెంబర్ 08 (వుదయం)
ఆగి ఉన్న ఫార్చునర్ కారును బైక్ ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం పటాన్చెరువు రోడ్డుపై సురేందర్ రెడ్డి గార్డెన్స్ ఎదురుగా మంగళవారం మధ్యాహ్నం జరిగింది. స్థానిక సీఐ రుద్వీర్ కుమార్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్ పల్లి నివాసి నిశ్వంత్(19) అతని స్నేహితుడు కంటేష్ తో కలిసి బైక్పై సుమారు మధ్యాహ్నం 12 గంటలకు ప్రాంతంలో పటాన్చెరు వైపు వెళుతుండగా సురేందర్ రెడ్డి గార్డెన్స్ ఎదురుగా ఆగి ఉన్న ఫార్చునర్ కారును ఢీకొట్టడంతో ఇద్దరు గాయపడ్డారని తెలిపారు. ఇద్దరిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అందులో నిశాంత్ తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం తరలిస్తుండగా మృతి చెందారని చెప్పారు. స్నేహితుడు కంటెస్కు తీవ్ర గాయాలు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

7వ వార్డు రామంతపూర్‌లో ఆహార భద్రత కార్డుల పంపిణీ

- మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కార్యక్రమం
- .కార్డుల ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 08 (వుదయం):
శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డు రామంతపూర్‌లో అర్హులైన లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డుల (డిజిటల్ రేషన్ కార్డుల) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ బండ్లగూడెం ప్రశాంత్, 13వ వార్డు కౌన్సిలర్ చాకలి అశోక్ పాల్గొని వార్డు ప్రజలకు ఆహార భద్రత కార్డులను అందజేశారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆహార భద్రత కార్డు అనేది అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే కీలకమైన పత్రం అని తెలిపారు. ఈ కార్డు ద్వారా అర్హులైన కుటుంబాలకు తక్కువ ధరకు లేదా ఉచితంగా నిత్యావసర సరుకులు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పాత కాగితపు రేషన్ కార్డుల స్థానంలో ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తోందని చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ తెలిపారు. డిజిటల్ విధానంలో కార్డుల వివరాలను ధృవీకరించేలా చర్యలు తీసుకోవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు.కౌన్సిలర్ బండ్లగూడెం ప్రశాంత్ మాట్లాడుతూ.. కొత్త స్మార్ట్ ఆహార భద్రత కార్డుల్లో అధునాతన భద్రతా ఫీచర్లు ఉంటాయని తెలిపారు. నకిలీ కార్డులను అరికట్టేందుకు డిజిటల్ ధృవీకరణతో పాటు పలు భద్రతా అంశాలను పొందుపరిచినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కార్డులను రూపొందించారని, ఇవి ఏటీఎం తరహా రూపంలో స్మార్ట్ లుక్‌తో ఉంటాయని తెలిపారు.ఆహార భద్రత కార్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచిత సన్నబియ్యం అందిస్తోందని కౌన్సిలర్ ప్రశాంత్ తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందించే విధానం వల్ల పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు బండ్లగూడెం ప్రశాంత్, చాకలి అశోక్, మాజీ సర్పంచ్ చందిప్ప వెంకట్ రెడ్డి, రేషన్ డీలర్ కొలంపు అనితా రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. వార్డు ప్రజలు బక్కనోళ్ల నాగభూషణ్, సాయి కుమార్ రెడ్డి, బండ్లగూడెం ప్రవీణ్, నందు గౌడ్, పాండు, వడ్ల ప్రశాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నగర్‌లో గణేష్ మండపాల పరిశీలన..

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 8)
రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేస్02లో ఆయిట్ పోస్ట్ పోలీసులు వినాయక మండపాలను సందర్శించి పరిశీలించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు.
వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, భక్తులు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు కోరారు. నిబంధనలు, భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పరిశీలనలో పోలీస్ సిబ్బంది సంతోష్ కుమార్, సాయి రామ్ పాల్గొన్నారు.

మహిళ శాసనసభ్యులపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి

వారం రోజుల పాటు ధర్నాలు, రాస్తారోకలతో దద్దరిల్లిన వర్ధన్నపేట. 1000 రోజుల పాలనలో హామీల అమలు ఎక్కడ? తెలంగాణ మహిళా లోకానికే అవమానం బేషరతుగా క్షమాపణ చెప్ప సీఎం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్

ఐనవోలు , సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

ఐనవోలు మండల కేంద్రం లో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ నిన్న అసెంబ్లీ ముందు బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడికి రేవంత్ రెడ్డి బాధ్యత వహిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వర్ధన్నపేటలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకొనగా ఐనవోలు మండల కేంద్రంలో మహిళలతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు..వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ మాట్లాడుతూ..నిన్న అసెంబ్లీ వద్ద జరిగిన అవమానం ఒక్క బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకే కాదు తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానం. హోమ్ మంత్రిగా పోలీసులతో రేవంత్ చేసిన ఈ అవమానానికి కచ్చితంగా బాధ్యత తీసుకోవాల్సిందే, మా ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టం. మహిళా ఎమ్మెల్యేల గొంతు పిసకడం, చీరలు లాగడం, దుర్మార్గంగా వ్యవహరించడం..పలువురు నేతలకు గాయాలు చేయడం, అక్రమ అరెస్టులకు పాల్పడటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాను. రేవంత్ సర్కార్ అరాచక వైఖరికి నిరసనగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి రావడం నేరమా?

మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా పోలీసులతో అవమానపరచడం చూస్తుంటే.. రాష్ట్రంలో మహిళలకు ఎలాంటి రక్షణ ఉందో అర్థమైతుంది. మహిళలను ఈ రకంగా అవమానపరచడమే మీ కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యమా? ఇదేనా మహిళలకు రక్షణ అంటే? మహిళలను కోటీశ్వరులను చేయడం దేవుడెరుగు... శాసనసభ్యులుగా ఉన్న మహిళలకే రక్షణ లేకపోతే, రాష్ట్రంలోని సామాన్య మహిళలకు ఏ రక్షణ ఉంటుంది? నిన్న అసెంబ్లీ ముందు మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడికి రేవంత్ రెడ్డి బాధ్యత వహిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ కార్డును ప్రజలు దాచుకోవాలని అప్పట్లో భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి చెప్పారు. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి వచ్చి హామీల వివరాలు చెబుతామని అన్నారు. మరి ఆ హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా? అని ప్రశ్నించారు.

ప్రస్తుత ప్రభుత్వం మాత్రం అరకొర నోటిఫికేషన్లతో నిరుద్యోగులను మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు రూ.12 వేలకోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యా లు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బాణాపూర్‌లో నిర్మించిన ఇళ్ల విషయంలో పేదలకు న్యాయం జర గాలి. వేలాది మంది లబ్ధిదారులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. అవసరమైతే కలెక్టరేట్‌ను ముట్టడించి పేదల పక్షాన పోరాడ తామని హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా పథకం ద్వారా రైతు కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. రైతు కుటుంబంలో ఎవరైనా చనిపోతే 10 రోజుల్లోనే రూ.5 లక్షల రైతు బీమా అందేలా కేసీఆర్ ప్రభుత్వం వ్యవస్థను ఏర్పాటు చేసింది. 1.85 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు ఈ పథకం ద్వారా అండగా నిలిచామన్నారు. రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు నిధుల ను సక్రమంగా అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం, స్కిల్ యూనివర్సిటీ పేరుతో పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీయడం సరికాద న్నారు. విద్యార్థులు, మహిళలు, రైతులు, నిరుద్యోగుల సమస్యల పరి ష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మహాధర్నాను విజయవంతం చేసిన మహిళలు, అక్క చెల్లెళ్లు, విద్యార్థులు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కదం తొక్కారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షురాలు ఎల్లవుల లలిత యాదవ్ , మాజీ జడ్పీటీసీ సునీత , మహిళా నాయకులు మాధవి, స్వరూప, పర్వతగిరి మాజీ ఎంపీపీ రజిత, పర్వతగిరి మండల మహిళా నాయకురాలు బరిగేలా విజయ, రాణి, అర్చన,చౌటపల్లి మాజీ ఎంపీటీసీ లావణ్య వడ్లకొండ మాజీ ఎంపీటీసీ పట్టపురం తిరుమల ,వడ్లకొండ సర్పంచ్ డెక్క సునీత ఆమడగాని జ్యోతి ముఖ్య నాయకులు, పాల్గొన్నారు

మెరుగైన వైద్య సేవలను అందించాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ, సెప్టెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :

ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వ్యాక్సిన్ గది, ఆపరేషన్ థియేటర్, ఇన్‌పేషెంట్ గది, సిబ్బంది గది, నర్సుల గది, ఇంజక్షన్ రూమ్, ల్యాబొరేటరీ, ఫార్మసీ, టాయిలెట్స్, తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను కలిసి వారు ఏ సమస్యతో వైద్య సేవల కోసం వచ్చారో కలెక్టర్ ఆరా తీశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది స్పందన,తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలతో పాటు నిర్వహణ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించాలని వైద్యులు,సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది అందుబాటులో ఉండేలా షిఫ్ట్‌ల వారీగా విధులు కేటాయించాలని, ప్రతి షిఫ్ట్‌లో అవసరమైన సిబ్బంది తప్పనిసరిగా విధుల్లో ఉండేలా పర్యవేక్షించాలని వైద్యాధికారిని ఆదేశించారు. హాస్పిటల్ నిర్వహణ పక్కాగా ఉండాలని...రోగులకు మెరుగైన వైద్యం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కిరణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

వర్ధన్నపేట సీఐకి ఘన సన్మానం

శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన నాయకులు

వర్ధన్నపేట సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

వరంగల్ జిల్లా కమిషనరేట్ పరిధిలో వర్ధన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కే సంజీవ రావు నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గబ్బెట బాబు కాంగ్రెస్ పార్టీ రాయపర్తి జనరల్ సెక్రెటరీ సోడపు శ్రీనివాస్ జర్నలిస్టు దళిత రత్న మల్లేష్, జర్నలిస్టు ఐత లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా సీఐనీ శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ సంజీవరావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ,

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలు, పోలీసులు పరస్పర సహకారంతో ముందుకు సాగితే శాంతియుత వాతావరణం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

రాయపర్తి సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి హాజరై విద్యార్థులకు స్వయంగా ఉచిత యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత దుస్తులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గిస్తుందని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో, సమానత్వంతో పాఠశాలకు రావడానికి యూనిఫాందోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మండల కేంద్రం లోధర్నా చేపట్టిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల,నేతల అరెస్టు

వర్ధన్నపేట ,సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

వర్ధన్నపేట మండల కేంద్రంలో నిన్న తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు జరిగిన అవమానాన్ని నివసిస్తూ నేడు మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం మండల , పట్టణ మహిళలు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల ప్రతినిధులు , మాజీ ప్రతినిధులు నిర్వహించారు.

ఈ క్రమంలో భారీగా వెహికిల్స్ ఆగిపోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ జరగని విధంగా అసెంబ్లీ సమావేశాలు ఏకపక్షంగా నిర్వహించడం, ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా రాజ్యాంగ విరుద్ధంగా అరెస్ట్ లు చేయడం జరిగింది. శాసనసభ్యులను ఘోరంగా అవమాన పరచడం జరిగింది.ముఖ్యంగా మహిళ ఎమ్మెల్యేలను చీరలు పట్టి గుంజడం, వెంట్రుకలు బట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ప్రజాస్వామ్యమా?లేక రాచరికమా?అని సందర్భంగా ప్రశ్నించడం జరిగింది. ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమలమధుసూదన్,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,గుజ్జ సంపత్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీరన్న,తుమ్మల అరుణ శ్రీధర్, తిరుపతి సురేష్, సింగరబోయిన రమా రాజశేఖర్, దుగ్యాల జ్యోతి మాధవరావు,మాజీ కౌన్సిలర్లు తోటకూర రాజమణి,పూజారి రఘు ,శ్రీను, దేవేందర్ రావు, అంగోత్ బిక్షపతి,కొండేటి శ్రీనివాస్,కొండేటి సంపత్,సుంకర సాంబయ్య,అంబటి ఎల్ల స్వామి,దేవేంద్ర యాదవ్,సుధాకర్, అయితే ఎల్లయ్య,

ఎండి అజీమ్,శ్రీధర్, బాల్యరమేష్, బోడ్డుపల్లి శ్రీకాంత్, ఏకాంబచారి, భూక్యా ఘోర, సుమన్,సురేందర్, వసంత నాయక్, వీరన్న,మొ,,లగు వారు పాల్గొన్నారు

పట్టాలులేని భూముల రైతుల పంట పొలాలకు యూరియాను అందజేయాలి

ఏడిఏ శ్రీనివాస్ కు సొసైటీ చైర్ పర్సన్ శ్రీనివాస్ వినతి పత్రం.

ఖానాపురం, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని పట్టాలు లేని భూముల రైతుల పంట పొలాలకు నానో యూరియా గాని యూరియాను అందజేయాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు.మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో చైర్ పర్సన్ రైతుల పక్షాన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పట్టాలు లేని భూముల రైతుల పంట పొలాల అవసర నిమిత్తం యూరియాను సకాలంలో రైతులకు అందజేయాలని వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్ కు సొసైటీ ద్వారా మండల రైతుల పక్షాన వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు,ఆత్మ డివిజన్ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, ఏపోబోగ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు మండవ ప్రసాదరావు,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, నాయకులు రెడ్డి నాగార్జున రెడ్డి, ముదురు కుమారస్వామి, మోహన్, వెంకన్న, వీరస్వామి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు

నిర్బంధాలు, హౌస్ అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీ గొంతును నొక్కలేరు.

ప్రజల పక్షాన మా బిఆర్ఎస్ పోరాటం ఆగదు!

మాజీ జిల్లా సమన్వయ సమితి అధ్యక్షురాలు లలిత యాదవ్

ఐనవోలు , సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో శాంతియుత నిరసనలకు పిలుపునిస్తే నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ని వారి నివాసంలో మంగళవారం హౌస్ అరెస్ట్ చేయడం కాంగ్రెస్ పిరికితనానికి నిదర్శనం. ఖాకీలను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు లలిత యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. నిర్బంధాలు, హౌస్ అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీ గొంతును నొక్కలేరు. ప్రజల పక్షాన మా పోరాటం ఆగదు! 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలపై అసెంబ్లీ గేటు వద్ద పోలీసుల దాడి, అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు! నిన్న తెలంగాణ అసెంబ్లీ వద్ద మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూన్నామని అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి జరిగిన అవమానానికి నిరసనగా, ప్రజాస్వామ్య హక్కులను మరియు మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది.ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులతో గౌరవంగావ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు ఉంది. నిన్నటి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సబితమ్మకు జరిగిన అవమానం తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన అవమానం! మహిళా ప్రజాప్రతినిధులను గౌరవించాలప్రజాస్వామ్యాన్ని కాపాడాలి! అని లలిత యాదవ్ కోరారు.

చేనేత కార్పొరేషన్లకు రూ. 100 కోట్లు కేటాయించాలి

పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ

భూపాలపల్లి: సెప్టెంబర్ 08 (వుదయం విలేకరి)

తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కార్పొరేషన్ మరియు చేనేత కార్పొరేషన్ లకు రూ.100 కోట్లు కేటాయించి చేనేత కార్మికుల సంక్షేమం కోసం మరియు పద్మశాలి నిరుద్యోగ యువతీ యువకులకు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి కోసం కేటాయించాలని జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ 'సీఎం రేవంత్ రెడ్డి కోరుతున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం 33 జిల్లాలలో ఒక ఎకరం భూమి కేటాయించి పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని కోరారు హైదరాబాద్ లో పద్మశాలీల కోసం కోకాపేటలో కేటాయించిన స్థలంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం

పది కోట్లు కేటాయించి పద్మశాలి భవనం నిర్మాణం చేయాలని రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వస్త్ర పరిశ్రమలు ఏర్పాటు చేసి చేనేత కార్మికులు పద్మశాలీలకు ఉపాధి కల్పించాలని కోరారు.

కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై "ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నిరసనలు విజయవంతం

మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు

పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు

పర్వతగిరి , సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామ రావు మరియు వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు & ఇంచార్జ్ అరూరి రమేష్ పిలుపు మేరకు గత వారం రోజులుగా కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై "ఆరు గ్యారెంటీల వైఫల్యంపై పార్టీ ఆదేశాలను అనుసరించి నిరసన కార్యక్రమంలు చేపట్టి,విజయవంతం చేసిన జిల్లా, మరియు మండల నాయకులకు కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు,పార్టీ అభిమానులకు, యూత్ మరియు సోషల్ మీడియా నాయకులకు పేరు పేరునా పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ధన్యవాదములు తెలుపారు

భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో, మరింత ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి మీ వంతు కృషి అందించాలని కోరుకుంటున్నాం. మీ నిబద్ధత, క్రమశిక్షణ, నాయకత్వంపై ఉన్న విశ్వాసం మరింత బలపడుతూ, ప్రతి సందర్భంలో పార్టీ పిలుపుకు స్పందించే మీ సేవా భావం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం అని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు.

బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సొసైటీ డైరెక్టర్

పర్వతగిరి , సెప్టెంబర్ -8 (వుదయం ప్రతినిధి):

మండలం చౌటపెల్లి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ దామెర ఆగయ్య మంగళవారం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ బీఆర్ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మట్టపెల్లి వంశీ రావు , చిన్న మాధవరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చౌటపెల్లి గ్రామ అధ్యక్షులు మట్టపెల్లి వంశీరావు, చిన్నమాధవరావు,బొట్ల మధు,గుర్రం యాదగిరి లు ఉన్నారు..

మాజీ సీఎం ఇంటిపైకి గుండాలను సీఎం రేవంత్ పంపడం సిగ్గుచేటు

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి.

ఖానాపురం, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలను గౌరవించేది పోయి మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత ప్రజ నాయకుడు ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మహనీయుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్ హౌస్ కు కాంగ్రెస్ గుండాలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ వాహనాలను ఎస్కార్ట్ గా గుండాలకు పంపించి కేసీఆర్ను అంతం చేయాలని చూడడం ఈ ముఖ్యమంత్రి దిగజారుడుతనానికి చేతగానితనానికి నిలువెత్తున నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య ముఖ్యమంత్రిని తీవ్రస్థాయిలో విమర్శించారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ వేముల పల్లి ప్రకాష్ రావు ఇంటి వద్ద సర్పంచులు ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రూపకర్త మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇంటిని ఎర్రవల్లిలో కాంగ్రెస్ గుండాలు ముట్టడించడం పార్టీ ఎమ్మెల్యేలను,

ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రానీయకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని నోటికొచ్చినట్టు మాట్లాడుతూ, మహిళల పట్ల రాక్షస ప్రవర్తన చేస్తూ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం, అమానుషమని తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్రంలో ఇట్లర్ పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నాడని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు మాడ్రాజు వెంకన్న, దాసరి రమేష్, బాదరబోయిన నరేష్, కూస విమలలింగమూర్తి, భానోత్ వీరన్న, బాధవత్ జ్యోతిబాలకిషన్, గొంది సుజాతనాగేశ్వరరావు, ఆబోతు శ్రీలతఅశోక్, లకావత్ వసంతప్రవీణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఉపాధ్యాయ పురస్కార మహోత్సవం

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం - 2026 సందర్భంగా కాగజ్‌నగర్ మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ పురస్కార మహోత్సవాన్ని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి ఉజ్వల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి వంటి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ మరియు జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ కొయ్యడ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి, పురస్కారాలు అందజేశారు. కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయుల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం

నర్సంపేట వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 8.

నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి.. దోసపహాడ్ ప్రాజెక్టు పునరుద్ధరణకు కసరత్తు

సూర్యాపేట సెప్టెంబర్ 8 వుదయం ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నా విద్యుత్ అంతరాయం, మోటార్ల మరమ్మతులు, పైప్ లైన్ లీకేజీలతో అంతరాయం ఏర్పడుతోందన్నారు. భవిష్యత్ లో సమస్య రాకుండా గతంలో ఉన్న దోసపహాడ్ ప్రాజెక్టును పునరుద్ధరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. మిషన్ భగీరథ అధికారులతో ఫీల్డ్ విజిట్ చేసి సమస్యలు గుర్తించామని, ప్రస్తుతం 9 నుంచి 10 వాటర్ ట్యాంకులను నింపి వివిధ వార్డులకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పాలకవర్గం ముందుకు వచ్చిందని, అభివృద్ధికి నిధుల కోసం ప్రభుత్వ స్థాయిలో ప్రయత్నిస్తున్నామని అన్నారు. కమిషనర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ సరఫరాకు అంతరాయం వచ్చినప్పుడు ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నామని, వర్షాలు లేక బోర్లు ఎండిపోవడంతో మూసీ అధికారులతో మాట్లాడి సద్దుల చెరువును నింపామని, దీంతో చుట్టుపక్కల బోర్లకు కొంత నీరు వస్తోందన్నారు.

వైస్ చైర్ పర్సన్ షఫీ ఉల్లా మాట్లాడుతూ తాగునీటి సమస్యను త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు మాట్లాడుతూ ఎన్ హెచ్-65 కింద ఉన్న 60 ఫీట్ల రోడ్డు నుంచి కలెక్టరేట్ కు కనెక్టివిటీ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున మాట్లాడుతూ నీటి సరఫరాపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టకపోతే రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బందులు వస్తాయని, ట్యాంకర్ కోసం అధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ పాలకమండలి సభ్యులు ఫోన్ చేస్తే అధికారులు తప్పనిసరిగా స్పందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ వార్డుల్లో ఓడిపోయిన కౌన్సిలర్లు పెత్తనం చేస్తున్నారని, ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 18వ వార్డు కౌన్సిలర్ డా.వి.రామమూర్తి, 31వ వార్డు దిలీప్ రెడ్డి మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని, సుందరయ్య నగర్ లో 3 నెలలుగా లీకేజీ సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్ మాట్లాడుతూ రోడ్లపై పశువులతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎయిర్ టెల్ సంస్థ తవ్విన గుంతలను పూడ్చలేదని చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలు రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల వరకే సరుకులు అన్ లోడ్ చేసుకునేలా చూడాలని కోరారు ఈ సమావేశంలో కౌన్సిలర్లు, ఈఈ కిరణ్, పబ్లిక్ హెల్త్ డీఈలు రమాదేవి, అనిల్, ప్రణయ్ రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, ఆర్వో జ్ఞానేశ్వరి, గౌస్, ప్రసాద్ పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఆర్యవైశ్య సంఘం ఒకరోజు నిరాహార దీక్ష

సూర్యాపేట సెప్టెంబర్ 8 వుదయం ప్రతినిధి

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మరియు రైల్వే సాధన కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షకు సాయంత్రం 5 గంటలకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై బెలిదె శ్రీనివాసులుకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పీవీసీ కంపెనీ ఎండీ మీలా మహదేవ్ మద్దతు పలికి దీక్షలో పాల్గొన్న వారికి పూలదండలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, గండూరి ప్రకాష్, జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, ధర్మార్జున్, ఊర రామ్మూర్తి యాదవ్, రాపర్తి శ్రీనివాస్, మొరిశెట్టి కోటేశ్వరరావు, బూపతి రాములు, మిర్యాల వెంకటేశ్వర్లు, చల్లమల్ల నరసింహులు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, బ్రహ్మోండ్లపల్లి మురళీధర్, చల్లా లక్ష్మయ్య, తోట శ్యామ్ ప్రసాద్, మంచాల రంగయ్య, కర్నాటి రవి, చల్లా లక్ష్మి కాంత్, రాచకొండ శ్రీనివాస్, ఈగ దయాకర్ గుప్త, మిట్టపల్లి రమేష్, తాళ్లపల్లి రామయ్య, సోమ వెంకటేశ్వర్లు, సుమన్ వెంకన్న, గుడిపాటి రమేష్, సోమ ప్రవీణ్, బెలిదె అంజయ్య, బెజగం ఫణి, మహిళా సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ బెలిదె రాధ, తల్లాడ మోహన్, బొల్లం సురేష్, భోనగిరి కృష్ణ, తల్లాడ సోమయ్య, జూలకంటి నాగరాజు, సోమ సోమేశ్వర్, నవిలిపురి నరేందర్, మహంకాళి సోమయ్య, మహిళా సంఘం నాయకులు దేవరశెట్టి ఉమారాణి, లకుమారపు పద్మజ, అక్కినపల్లి సంతోషి, ఓరుగంటి లావణ్య, యర్కచర్ల శోభారాణి తదితరులు పాల్గొన్నారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి మధు ఆధ్వర్యంలో పలువురు మిల్లర్లు కూడా దీక్షకు సంఘీభావం ప్రకటించారు.

పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

- **మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు**
- **ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగుల్లో నిత్యావసరాల పంపిణీ**
- **కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత: మున్సిపల్ కమిషనర్**

చండూరు, సెప్టెంబర్ 8(వుదయం):

పట్టణ పరిశుభ్రతకు పగలు, రాత్రి తేడా లేకుండా శ్రమిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. చండూరు మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం పారిశుద్ధ్య సిబ్బందికి సంక్షేమ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ కవర్లకు స్వస్తి పలుకుతూ పర్యావరణహితమైన జూట్ బ్యాగులలో సబ్బులు, బెల్లం, కొబ్బరి నూనెలను కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. సమాజానికి పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వారి శ్రమతోనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నారని ప్రశంసించారు. పట్టణాభివృద్ధిలో కార్మికులు అంతర్భాగమని, వారి సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పునర్వినియోగించగల జూట్, క్లాత్ బ్యాగులను వాడాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం మాట్లాడుతూ.. ఎండ, వాన, చలిని సైతం లెక్క చేయకుండా సేవలందిస్తున్న కార్మికుల ఆరోగ్యం, భద్రతకే తమ మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. ప్లాస్టిక్ స్థానంలో పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొన్నెడ్డి మధు, కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు, మేనేజర్ జి. రాములు, వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, ఎ. జగన్, బి. సాయిరాం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

విజయరాఘవాపురంలో సేవా కార్యక్రమాల జోరు

మునగాల, సెప్టెంబర్ 8 (వుదయం):

మునగాల మండలం విజయరాఘవాపురం గ్రామంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య గ్రంథాలయంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వైద్య సిబ్బంది అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. అనంతరం గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం, జలసిరి పనుల్లో భాగంగా మ్యాజిక్ ట్రైన్, బోరుబావుల పునఃపూరణ, జల మహోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. బోరుబావుల పునఃపూరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ సుంకర పిచ్చయ్య, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పోతురాజు నరసయ్య, మేకల వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, మారోజు ప్రణీత్, జూకూరి రామలింగయ్య, కంటి వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ప్రతిపాదిత స్థలాలపై ఏఏఐ సాంకేతిక పరిశీలన

- **తిమ్మంపేటలో క్షేత్రస్థాయి పరిశీలనను పర్యవేక్షించిన కలెక్టర్ అంకిత్**
- **రన్‌వే, అప్రోచ్ ప్రాంతాలు, కొండలు, అటవీ ప్రాంతాలు, రైల్వే-రహదారి మార్గాలపై సమగ్ర అధ్యయనం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదిత స్థలాలపై ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సాంకేతిక నిపుణుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. రెండు రోజులుగా జిల్లాలోని వివిధ ప్రతిపాదిత ప్రాంతాలను పరిశీలిస్తున్న బృందం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భౌగోళిక, భౌతిక, సాంకేతిక అంశాలను అధ్యయనం చేస్తోంది. మంగళవారం ములకలపల్లి మండలం తిమ్మంపేటలో జరుగుతున్న పరిశీలనను జిల్లా కలెక్టర్ అంకిత్ ఏఏఐ సాంకేతిక బృందం సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించి సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతానగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచ/దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను ప్రతిపాదిత ప్రాంతాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాల్లో విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలతను అంచనా వేసేందుకు ఏఏఐ సాంకేతిక బృందం సమగ్రంగా పరిశీలిస్తోంది. ఏఏఐ సభ్యులు భరత్‌రెడ్డి, ఎం.డి. ఏవియేషన్ నేతృత్వంలోని బృందం ప్రతిపాదిత ప్రాంతాల్లో భూమి స్వభావం, ఎత్తుపల్లాలు, కొండలు, అటవీ ప్రాంతాలు, నీటి ప్రవాహ మార్గాలు, రహదారులు, రైల్వే మార్గాలు, విద్యుత్ లైన్లు తదితర అంశాలను పరిశీలించింది. ముఖ్యంగా రన్‌వే ఏర్పాటుకు అవసరమైన భూభాగం, విమానాల అప్రోచ్ ప్రాంతం, పరిసరాల్లోని అడ్డంకులు, రన్‌వే దిశ వంటి అంశాలపై సాంకేతికంగా అంచనా వేసింది. గతంలో మ్యాప్‌ల ఆధారంగా సుమారు 500 ఎకరాల విస్తీర్ణాన్ని పరిశీలించినప్పటికీ, రన్‌వే, అప్రోచ్ ప్రాంతం, ఇతర అనుబంధ సౌకర్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు భూమిని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని సాంకేతిక బృందం తెలిపింది. ముఖ్యంగా అప్రోచ్ ప్రాంతానికి సుమారు 1.5 కిలోమీటర్ల పరిధిలోని భౌగోళిక పరిస్థితులను కూడా అధ్యయనం చేయాల్సి ఉంటుందని పేర్కొంది. కొన్ని ప్రతిపాదిత ప్రాంతాలకు సమీపంలో ఉన్న రైల్వే మార్గాల ప్రభావాన్ని కూడా బృందం పరిశీలించింది. సత్తుపల్లి గూడ్స్ రైల్వే లైన్ కొన్ని ప్రాంతాల్లో సుమారు 100 నుంచి 120 మీటర్ల దూరంలో ఉండటంతో రన్‌వే దిశ, విమానాల అప్రోచ్‌పై దాని ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నారు. రైల్వే విద్యుదీకరణ వ్యవస్థ వల్ల ఏర్పడే విద్యుదయస్కాంత ప్రభావాలు విమానాశ్రయ కమ్యూనికేషన్, నావిగేషన్ వ్యవస్థలపై ప్రభావం చూపే అవకాశాలను కూడా పరిశీలించి, అవసరమైన సాంకేతిక రక్షణ చర్యలు, రైల్వే శాఖ అనుమతుల అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. అదేవిధంగా మట్టి మడులు, ఓవర్‌బర్డెన్ తొలగింపు సాధ్యాసాధ్యాలను కూడా అంచనా వేయనుంది. నీటి ప్రవాహ మార్గాలు, వాగులు, కాలువలు ఉండటం కూడా స్థల ఎంపికలో కీలక అంశమని సాంకేతిక బృందం పేర్కొంది. రన్‌వే కింద నీటి ప్రవాహ మార్గాలు ఉంటే ఎదురయ్యే సమస్యలు, డ్రైనేజీ ఏర్పాట్లు, భూమి ఆకృతిని బట్టి రన్‌వే దిశను మార్చే అవకాశం వంటి అంశాలను కాంటూర్, టోపోగ్రాఫికల్ మ్యాప్‌ల ఆధారంగా పరిశీలించనున్నారు. అదే విధంగా బ్లాక్ కాటన్ సాయిల్ వంటి మట్టి రకాలు ఉన్న ప్రాంతాల్లో నిర్మాణానికి అవసరమైన భూసాంకేతిక అంశాలను కూడా అధ్యయనం చేయనున్నారు. అటవీ భూములు, ఓపెన్ ఫారెస్ట్ ప్రాంతాలు, పర్యావరణ అనుమతులు, చెట్ల తొలగింపు తదితర అంశాలపై సంబంధిత శాఖల నుంచి అవసరమైన వివరాలను సేకరించి పరిశీలించనున్నారు. విమానాశ్రయ స్థల ఎంపికలో భూమి విస్తీర్ణంతో పాటు రన్‌వే దిశ, అప్రోచ్ మార్గం, పరిసర కొండలు, అటవీ ప్రాంతాలు, నీటి ప్రవాహ మార్గాలు, రైల్వే-రహదారి మార్గాలు, విద్యుత్ లైన్లు, గాలి వేగం-దిశ, వర్షపాతం, భూసాంకేతిక పరిస్థితులు వంటి అనేక అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఏఏఐ సాంకేతిక బృందం స్పష్టం చేసింది.

ప్రస్తుతం జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన ప్రాథమిక సాంకేతిక అధ్యయనంలో భాగమేనని, ఇప్పటివరకు ఏ ఒక్క ప్రాంతాన్ని తుది విమానాశ్రయ స్థలంగా ఎంపిక చేయలేదని అధికారులు స్పష్టం చేశారు. ఏఏఐ సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక, సంబంధిత శాఖల అనుమతులు, భౌగోళిక-పర్యావరణ అంశాలు, భవిష్యత్ కనెక్టివిటీ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, సీపీఓ సునీత, ములకలపల్లి తహసీల్దార్ స్వాతి బిందు, ఆర్‌అండ్‌బీ అధికారి నాగేశ్వరరావు, సర్వే అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం

భద్రాచలం, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

భద్రాచలం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో వరుసగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని భద్రాచలం టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాంతాల్లో జరుగుతున్న మోటార్ సైకిళ్ల దొంగతనాలపై ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందడంతో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. భద్రాచలం పట్టణంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో అందిన ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు భద్రాచలం టౌన్ ఎస్సై బి. రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించేందుకు పట్టణంలోని ప్రధాన రహదారులు, అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్

సూర్యాపేట, సెప్టెంబర్ 8: వుదయం ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను పోలీసు బలంతో నొక్కేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం సూర్యాపేట ఖమ్మం క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున, మాజీ జెడ్పీటీసీ జీడీ భిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, బండారు రాజా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలనైదులు, మండల అధ్యక్షులు తూడి నర్సింహారావు, వంగాల శ్రీనివాస్ రెడ్డి, దొంగరి యుగంధర్, జూలకంటి జీవన్ రెడ్డి, నాయకులు ఆకుల లవకుశ, ముదిరెడ్డి సంతోష్ రెడ్డి, ముదిరెడ్డి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే ఆర్థిక అభివృద్ధి

ఎంఈఓఎన్ జి శివకుమారి

చిలుకూరు సెప్టెంబర్ 08: (వుదయం)

మండల పరిధిలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం గ్రామంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా,అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "అందరికీ విద్య-అందరికీ అక్షరాస్యత", "అక్షరాస్యతతోనే అభివృద్ధి", "చదువు మన హక్కు-చదువు మన భవిష్యత్తు" వంటి నినాదాలతో గ్రామ ప్రజలకు అక్షరాస్యత ప్రాధాన్యతను తెలియజేశారు. విద్య వ్యక్తిగత వికాసానికే కాకుండా కుటుంబ, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పునాది అని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, ఎంఈఓ ఎన్ జి శివకుమారి, మాట్లాడుతూ, "అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడం మాత్రమే కాదు.. హక్కులను తెలుసుకొని, బాధ్యతలను నిర్వర్తిస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి అవసరమైన శక్తి" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులై సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ గ్రామ ప్రజలను ఆకట్టుకోవడంతో పాటు అక్షరాస్యతపై చైతన్యం కల్పించింది. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు టి వై ఎల్ ఎన్ స్వామి, ఐ రామాంజలి దేవి, చందా రాములు, ఎస్ అరుంధతి, డి వెంకట్ రెడ్డి, ఎన్ పరిమళమ్మ, కే వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

దుబ్బాక-మునిపంపుల గ్రామాల్లో రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలి

డీఈ కాళీ కుర్చీకి వినతిపత్రాలు ఇచ్చి సీపీఎం సర్పంచుల వినూత్న నిరసన

నల్గొండ జిల్లా

వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 08

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక మునిపంపుల గ్రామాల మధ్య అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు గుంతలను వెంటనే పూడ్చి, ప్రజల సమస్యను పరిష్కరించాలని మునిపంపుల, దుబ్బాక గ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా డిమాండ్ చేశారు. రోడ్డు మరమ్మతుల విషయంలో పలుమార్లు సంబంధిత ఆర్&బి అధికారులను కలిసి విన్నవించినప్పటికీ అధికారులు అందుబాటులో లేకపోవడం, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. అధికారులు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఆర్&బి డీఈ ఖాళీ కుర్చీకి వినతి పత్రాలు సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రోడ్డు గుంతలను పూడ్చడంలో ఆర్&బి అధికారులు నిర్లక్ష్యంగా బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పాదయాత్ర, ధర్నాలు, వినతి పత్రాలు అందించి నిరసనలు చేసినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రెండు రోజుల్లో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తాత మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గుమంది!

డప్పులతో ర్యాలీ.. వివేకానంద కూడలి లొ దిష్టిబొమ్మ దహనం

అశ్వారావుపేట

సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి)

అశ్వారావుపేట టీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలపై అశ్వరావుపేట కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డప్పులతో ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని వివేకానంద సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ తాత మధు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తాత మధు చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ శ్రేణుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటకూడదని, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న నాయకులు మాటలను అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. వివేకానంద కూడలిలో దిష్టిబొమ్మ దహనం అనంతరం తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లి ప్రజలకు 'మట్టా' కుటుంబమే శ్రీరామరక్ష..!

కల్లూరు సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ కోసం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించే కార్యకర్తలే పార్టీకి అసలైన వెన్నుముక అని, వారి సంక్షేమం, ఆత్మగౌరవాన్ని పరిరక్షించడమే నాయకత్వ ప్రధాన బాధ్యతని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు,డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. నాయకత్వం అనేది కేవలం అధికారానికి పరిమితం కాదని, పార్టీ జెండా మోసే ప్రతి కార్యకర్తకు కష్టసుఖాల్లో తోడుగా ఉండటానికేనని పునరుద్ఘాటించారు. పార్టీ కోసం నిలబడే ప్రతి కార్యకర్త కుటుంబానికి మట్టా కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్తల వ్యక్తిగత, ఆరోగ్య, ఆర్థిక సమస్యల్లో 'మట్టా టీమ్', 'ఆశా ఫౌండేషన్' ద్వారా తక్షణ సాయం అందిస్తూ నియోజకవర్గంలో కేడర్‌కు కొండంత ధైర్యాన్ని నింపుతున్నారు. ఆపద సమయంలో నాయకత్వం తలుపు తడితే చాలు సాయం అందుతుందనే నమ్మకాన్ని కార్యకర్తల్లో కలిగించారు. ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని కొనియాడారు. కేడర్ ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను నేరుగా నాయకత్వం దృష్టికి తీసుకువచ్చేలా ప్రత్యేక సమన్వయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ప్రతి ఇంటికీ చేర్చడంలో కేడర్ చూపిస్తున్

ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోంది

మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరును ఖండించిన పుట్ట మధూకర్

మంథని, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం 420 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, యువతకు రెండు లక్షల ఉద్యోగాల హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. హామీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిల పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించడాన్ని పుట్ట మధూకర్ తీవ్రంగా ఖండించారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి వైఖరి సరికాదన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు కొత్త పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. పెద్దపల్లి పట్టణం వెలుపల బస్సు డిపో ఏర్పాటు చేసి, ప్రస్తుత బస్టాండ్ స్థలాన్ని ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు లేదా జిల్లా కోర్టు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ హయాంలో

బీఆర్ఎస్ హయాంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, పింఛన్ల పెంపుతో పాటు రోడ్లు, చెరువులు, ఇళ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా, ఇబ్బందులు కల్పించినా వెనక్కి తగ్గేది లేదని, ప్రజలు, మహిళల తరపున నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, భూపాలపల్లి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న గంగిపల్లి వాసి రంగు మౌనిక

కరీంనగర్ సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి):

మానకొండూర్ మండల కేంద్రంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన పూసాల శరత్ సతీమణి రంగు మౌనిక న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆమె ఈ డాక్టరేట్ అందుకున్నారు. 2015లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన మౌనిక, 2016లో నల్సార్ విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్ఎం పట్టా పొందారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల సీనియర్ ప్రొఫెసర్ జి.బి. రెడ్డి పర్యవేక్షణలో "బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఇన్ హైదరాబాద్ సిటీ: ఎ లీగల్ స్టడీ" అనే అంశంపై ఆమె సమర్పించిన పరిశోధనా పత్రానికి విశ్వవిద్యాలయం పీహెచ్‌డీని ప్రదానం చేసింది. న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం పట్ల రంగు మౌనికను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజల తో పాటు గంగిపల్లి సర్పంచ్ వాల ప్రదీప్ రావు, మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి పూసాల శరత్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై రాస్తారోకో...

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ధర్నా నిర్వహించారు ఇట్టి ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విచ్చేసి ఇట్టి నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి అనంతరం రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల తరపున అసెంబ్లీలో ప్రశ్నించే మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అనుచితంగా దురుసుగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు తెలంగాణ అసెంబ్లీ వద్ద మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

పెద్దపల్లి సెప్టెంబరు 08 (వుదయం ప్రతినిధి)

జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో నేడు రెండు క్లిష్టమైన ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

పెద్దపల్లి జిల్లాలోని తురకల మద్దికుంట గ్రామానికి చెందిన 38 సంవత్సరాల వ్యక్తి బైక్‌పై నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడి, మోచేతి నొప్పితో జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లికి వచ్చారు. అవసరమైన వైద్య పరీక్షలు చేసిన అనంతరం Closed Radial Head and Coronoid Process Fracture with Elbow Subluxation ఉన్నట్లు నిర్ధారణ అయింది. రోగికి Open Reduction and Internal Fixation (ORIF) of Radial Head ith Herbert Screw Fixation and Elbow Reduction శస్త్రచికిత్సను చేయవలసి ఉందని గుర్తించడం జరిగింది. అత్యంత క్లిష్టమైన ఈ శస్త్ర చికిత్సను ఈరోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

గంగారం, కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన 42 సంవత్సరాల మహిళ గత మూడు నెలలుగా తీవ్రమైన తుంటి నొప్పితో బాధపడుతు జిల్లా ఆసుపత్రికి రావడం జరిగింది. సదరు రోగికి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, AVN (Avascular Necrosis) కారణంగా కుడి తుంటి కీళ్లలో Osteoarthritis ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీనికిగాను సదరు రోగికి Total Hip Arthroplasty (సంపూర్ణ తుంటి కీలు మార్పిడి శస్త్రచికిత్స) ను ఈరోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అత్యంత క్లిష్టమైన ఈ రెండు శస్త్ర చికిత్సలను చేసిన వైద్యులు ఆర్థో పెడిషియన్లు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్ కుమార్ అనేస్తేషియా వైద్యులు డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి లను, నర్సింగ్ సిబ్బందిని మరియు ఓటీ సిబ్బందిని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ గారు అభినందించడం జరిగింది. మరియు అత్యంత క్లిష్టమైన లాప్రోస్కోపిక్, యూరాలజీ, లేజర్, ఫిస్టులా, ఆర్థోస్కోపీ వంటి ఎన్నో శస్త్ర చికిత్సలు జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో జరుగుచున్నవని పెద్దపల్లి జిల్లా ప్రజలు వీటిని వినియోగించుకోగలరని జిల్లా సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ గారు కోరారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించండి

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాల పిలుపు మేరకు గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల బందు నిర్వహించడం జరిగింది ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కావడం ఆలస్యం కావడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీలైనంత తొందర ఫీజు బకాయిలు విడుదల చేయాలని కళాశాల యాజమాన్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

రైతుల సమస్యలపై రోడ్డెక్కిన బిజెపి నేతలు

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గోపాల్ రెడ్డి మారుతి జలపతి రెడ్డి లు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు కథలాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి కిసాన్ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి సర్పంచ్లు మల్యాల రమేష్ ధర్మపురి జెలందర్ సీనియర్ నాయకులు బద్రి సత్యం యాటకర్ల అశోక్ పిడుగు ఆనందరెడ్డి నరెడ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి కథలాపూర్ మహేష్ ఆరే శివ జిల్లా సత్యం బొమ్మ మధు నంద్యాడపు వెంకటేష్ నరేందర్ శ్రీధర్ నరేష్ మహిపాల్ ప్రసాద్ రాజం ప్రసాద్ రవి వెంకటేష్ రాజేష్ గంగాధర్ భూమయ్య రవీందర్ లోక్య నాయక్ రాజారెడ్డి మహేష్ సత్యం వెంకటేష్ రాజేష్ ప్రతాప్ సునీల్ సాయిరెడ్డి రాజేష్ రాంసింగ్ వీరేందర్ నవీన్ గంగారెడ్డి సురేష్ సాయి చిన్నరాజం భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరసన

సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ. మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ (టీఈజీజేఏసీ) విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంగా TGOs అధ్యక్షులు కృష్ణాయాదవ్ మాట్లాడుతూ, ఈ నెల 10వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని సంఘం నాయకులు గండూరి వెంకట్, నాగులపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అందుకోసం అన్ని శాఖల ఉద్యోగులతో సన్నాహక సమావేశాలు, నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రోజు మండల, డివిజన్, జిల్లా కేంద్ర కార్యాలయాల వద్ద భోజన విరామ సమయంలో ఈ నిరసనలు రాష్ట్రమంతటా నిర్వహిస్తున్నట్లు టీఈజీజేఏసీ ప్రకటించింది.

ప్రధానంగా పి.ఆర్.సి., పెండింగ్ డి.ఎ.లు, పదోన్నతులు, హెచ్.ఓ.డి. కార్యాలయాలలో 12.5 శాతం కోటా, మొదలగునవి వెంటనే పరిష్కరించాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో TNGOs Hyd సెంట్రల్ యూనియన్ నుండి వెంకట్, TEGJAC Member & I&PR ఫోరం అధ్యక్షులు నాగులపల్లి వెంకటేశ్వర రావు, TGOs ఫోరం జాయింట్ సెక్రటరీ వనజ, TNGOs I&PR ఫోరం అధ్యక్షులు జితేందర్, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆది నుండి దళిత వ్యతిరేకే...

మాదిగ లాయర్ ఫెడరేషన్
జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బొడ్డు నరేష్

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొదటి నుంచి దళిత వ్యతిరేకేనని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత అవమానకర వ్యాఖ్యలపై కేసీఆర్ నోరుమెదపకపోవడంతో మరోసారి బహిర్గతమైందని మాదిగ లాయర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బొడ్డు నరేష్ అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీ స్పీకర్ పదవికి ప్రత్యేకస్థానం ఉంటుందని అలాంటి రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ పై వ్యక్తిగత విమర్శలు అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని రాజకీయ నాయకులు విమర్శలు చేసుకునే హక్కు ప్రజాస్వామ్యంలో ఉందని హుందా తనంగా కాక వ్యక్తిగత అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం హేయమైనవని బొడ్డు నరేష్ పేర్కొన్నారు బీఆర్ఎస్ నేతలు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ వారి మీద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అసెంబ్లీ సమావేశాల తొలిరోజు అసెంబ్లీ ఆవరణలో సోమవారం చోటుచేసుకున్న పరిణామాలపై మంగళవారం మాదిగ లాయర్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బొడ్డు నరేష్ తీవ్రంగా స్పందించారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నల్లటి టీషర్టులు ధరించి అసెంబ్లీకి రావడానికి ప్రయత్నించడం పోలీసులు అడ్డుకోవడంతో తోపులాటలో ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తీవ్రంగా స్పందించారు తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని స్పీకర్ స్థానాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నరేష్ డిమాండ్ చేశారు శాసనసభ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉందని బొడ్డు నరేష్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి త్వర లో తెలంగాణ నుండి చావు డబ్బు తప్పదు

మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ హెచ్చరిక

కరీంనగర్ సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి):

శాంతినగర్ లోని ఇంటి చుట్టు పోలీసుల వచ్చి ముందస్తు అరెస్టులు పేరుతో అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుని ఇంటి ముందు డప్పు కొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడానికి తీవ్రంగా ఖండిస్తూ డప్పు కొట్ట వలసింది ప్రతిపక్ష నేత ఇంటి వద్ద కాదు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే ఓట్ల ద్వారా బుద్ధి చెప్పి డప్పు చప్పట్లు చేస్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రానివ్వకుండా పోలీసులతో అడ్డుకోవడం, మహిళా శాసనసభ్యుల పట్ల అనుచితంగా వ్యవహరించి దాడి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస్త ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలిచే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ప్రజల తరపున ప్రశ్నించే గొంతును అణచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదనీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం సరికాదని ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ, మహిళా శాసనసభ్యుల గౌరవానికి భంగం కలిగించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

స్పీకర్‌ను దూషించిన తాత మధు.. సభ్యత్వం రద్దు చేయాలి

కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,
కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య

ముత్తారం సెప్టెంబర్ 08(వుదయం ప్రతినిధి):

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య మంగళవారం తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్‌ను అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, శాసనసభ స్పీకర్ పదవి రాష్ట్ర ప్రజలందరికీ గౌరవనీయమైనదని,అలాంటి పదవిని అవమానించేలా మాట్లాడటం సమంజసం కాదన్నారు.ప్రజాప్రతినిధిగా వ్యవహరిస్తున్న తాత మధు తన హద్దులు దాటి మాట్లాడారని విమర్శించారు.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ రాజ్యాంగ సంస్థలు, ఉన్నత పదవుల పట్ల గౌరవం పాటించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉంటుందని చెప్పారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని, తాత మధుపై పార్టీ అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆయన సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు సంయమనంతో వ్యవహరించాలని రాజయ్య సూచించారు.

వరి సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు సాంకేతిక అవగాహన

రామడుగు, సెప్టెంబర్ 08 (వు దయం ప్రతినిధి)

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోరైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆత్మ ఆధ్వర్యం లో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ ఆధారిత శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా డా. పి. మధుకర్ రావు, సమన్వయకర్త & అధిపతి, టీఆర్వికే,కరీంనగర్ మాట్లాడుతూ వరి సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు సాంకేతిక అవగాహన కల్పించారు. ముఖ్యంగాకలుపుయాజమాన్యం, నీటి , పోషక సమగ్ర సస్యరక్షణ (IPM), సమగ్ర పోషక యాజమాన్యం (INM), సమగ్ర తెగుళ్ల యాజమాన్యం (IDM),సమగ్రపంటయాజమాన్యం (ICM) పద్ధతులను రైతులకు వివరించారు. పంట దిగుబడిని పెంచడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం సుస్థిర వరి సాగును ప్రోత్సహించేందుకు ఈ సాంకేతిక పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. యాసంగిలో దుక్కి దున్నకుండా వరి కొయ్యకాలులో మొక్కజొన్న పంట సాగు గురించి ప్రతీ రైతు కనీసం తను తినే ఆహారాన్ని పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం లో పండించుకోవాలని, అందులోని మెళకువలు, పద్ధతులను వివరించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు సన్నరకాలు సాగు చేసిన రైతులు ఈ నెల 10 వ తేదీ లోపు సీడ్ డీలర్ వద్ద విత్తనాలు తెచ్చుకున్నట్ల యింటే డీలర్ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఒకసారి డీలర్ ని సంప్రదించి సరిచూసుకోవాలని, ఒకవేళ రైతులు డీలర్ వద్ద కాకుండా స్వంత విత్తనం, ఇతర రైతుల నుండి లేక పరిశోధన స్థానాలనుండి(కెవికె , పొలాస, కూనారం) తీసుకువచ్చిన వారు స్వీయ ధ్రువీకరణ పత్రం తో ఏఈఓని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.తప్పనిసరిగా 10 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, ఇది ప్రతీ రైతు బాధ్యత అని లేని యెడల 500/- బోనస్ వర్తించదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రావుపేట సర్పంచ్ ఎడవెల్లి వనజ ఆత్మ బిటియం బి.స్రవంతి, ఏఈఓ టి.అనంతరాజ్, ఏటిఎం సుమాంజలి రైతులు పాల్గొన్నారు.

మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దురుసు ప్రవర్తనకు నిరసనగా మహిళల ఆందోళన

- **ప్రజాస్వామ్యంలో మహిళలకు ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం?**
- **మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మమతా రెడ్డి**

పెద్దపల్లి, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మాజీఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తరపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం, పోలీసులతో అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. మహిళలకు గౌరవం, భద్రత కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మహిళా ప్రజాప్రతినిధులపైనే పోలీసుల బలప్రయోగానికి పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడంద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేరని, పోలీసుల అండతో ప్రతిపక్షాన్ని అణచివేయాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మమతా రెడ్డి మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను అవమానించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దురుసు ప్రవర్తనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఒక్కటై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం, మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ లేకుండ

గోదావరి పుష్కరాల పనులను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి

పెద్దపల్లి, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి, భూసేకరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్, కేశఖండనం, అన్నదానం తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల కోసం ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి పనులతో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పుష్కరాల కోసం ఆర్అండ్బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.25 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పనులను సుమారు నాలుగు నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. మంథని ఆలయాల సమూహ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో 15 అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గౌతమేశ్వర, సురబాండేశ్వర, ఓంకారేశ్వర, త్రిబంధేశ్వర, మహాలక్ష్మి తదితర ఆలయాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

ఇప్పటికే 10 పనులకు టెండర్లు ఖరారయ్యాయని, డిజైన్ ఆమోదాలు పూర్తయ్యాయని, అవసరమైన పత్రాల ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. కాబట్టి క్షేత్రస్థాయిలో పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. శంకుస్థాపన కోసం పనులు నిలిపివేయాల్సిన అవసరం లేదని, శంకుస్థాపన కార్యక్రమం తరువాత నిర్వహించినప్పటికీ ముందుగా గ్రౌండ్ లెవల్ పనులను ప్రారంభించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చేపట్టాలని సూచించారు. పనుల సందర్భంగా రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నట్లయితే వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. అవసరమైన విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తలనీలాలు సమర్పించే అవకాశం ఉన్నందున కేశఖండనం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్నదాన మండపాల ఏర్పాట్లను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

రోడ్ల అభివృద్ధి, ఆలయాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం తదితర పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపినందున వాటిపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన డిజైన్ మార్పులకు సంబంధించిన ఆమోదాల కోసం సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అనుమతులను త్వరగా పొందాలని ఆదేశించారు.ఓదెల ఆలయ అభివృద్ధికి సంబంధించిన డిజైన్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

మంథని పట్టణంలోని ఇతర అంతర్గత రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ పనులను వచ్చే సంవత్సరం చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ఈ సమావేశంలో మంథని ఆర్‌డీఓ సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ఏ.డి.సుప్రియ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల మంగళవారం ఈవీఎం గోదాంను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం వీవీప్యాట్ గోదాంను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ గోదాం భద్రత రక్షణకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదికలను ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు తెలిపారు ఈవీఎంలు వీవీప్యాట్‌ల భద్రతకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై కూడా ఆరా తీశారు ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు అనంతరం ఈవీఎం గదులు వీవీప్యాట్ గదుల్లో ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులతో పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి

తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ అర్బన్ తహసీల్దార్ రాంమోహన్ ఎన్నికల పర్యవేక్షకులు జ్యోతి వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భావప్రకటన స్వేచ్ఛను హరిస్తే ఊరుకోం

టీయుడబ్ల్యూజే ప్రదర్శనలో ముక్తఖంఠంతో హెచ్చరించిన జర్నలిస్టులు

దేశంలో భావాప్రకటన స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను హరించేందుకు పాలకులు ప్రయత్నిస్తే ప్రజాస్వామికవాదుల నుండి ప్రతిఘటన తప్పదని జర్నలిస్టులు హెచ్చరించారు. ఢిల్లీలో విధినిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులపై పోలీసుల దాడి, అక్రమ కేసు, అరెస్టును నిరసిస్తూ మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జర్నలిస్టులు, ప్రజాస్వామికవాదులు కొవ్వుత్తులతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. బషీర్ బాగ్ లోని టీయుడబ్ల్యూజే కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ నిరసన ప్రదర్శన, నిజాంకాలేజీ మీదుగా జగజీవన్ రాం విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు సీనియర్ పాత్రికేయులు, ప్రజాస్వామికవాదులు ప్రసంగించారు. ప్రజాస్వామిక ఈ దేశంలో పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, స్వేచ్ఛను ఖునీ చేస్తూ, తమకు అనుకూలమైన విధానాలను ఎన్డియే ప్రభుత్వం అవలంబించడం అప్రజాస్వామికమని సీనియర్ పాత్రికేయులు, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ ఆందోళన వ్యక్తం చేసారు. ఐదు రోజుల క్రితం ఢిల్లీలో విధినిర్వహణ లో ఉన్న మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన మహిళా జర్నలిస్టులు షాహిన్ ఖాన్, నఫీజా ఖాన్ లపై పోలీసులు దాడి చేయడం, వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను, జర్నలిస్టుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఈ సభలో పాల్గొన్న పలువురు

సూచించారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు అన్నారు. మహిళా జర్నలిస్టులకు న్యాయం చేయడంతో పాటు, ఘటనకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ ప్రదర్శనలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, కె. అజిత, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షురాలు అత్తలూరి అరుణ, టీయుడబ్ల్యూజే మహిళా జర్నలిస్ట్స్ విభాగం కన్వీనర్ రాజేశ్వరీ, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు సంధ్య, సీనియర్ పాత్రికేయులు వనజ, స్వప్న, విమల, టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, బి. కిరణ్ కుమార్, హెచ్.యు.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి, తెలంగాణ ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియొద్దీన్ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో వైభవంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- సెప్టెంబర్ 23, 24 తేదీల్లో నిమజ్జనం...
- పీస్ కమిటీ సమావేశంలో గణేష్ ఉత్సవాలు నిమజ్జన ఏర్పాట్ల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనం నేపథ్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో జగిత్యాల జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో కలిసి పాల్గొని ఏర్పాట్లపై సమీక్షించారు జిల్లాలోని జగిత్యాల కోరుట్ల మెట్‌పల్లి ధర్మపురి రాయికల్ మొత్తం ఐదు మున్సిపాలిటీల్లో చేపడుతున్న ఏర్పాట్లపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లను గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారిని ప్లాన్ ఆఫ్ యాక్షన్ అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లాలో పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకుంటున్నామ అదే మంచి సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించాలన్నారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనాన్ని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించాలని తెలిపారు వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు ట్రాఫిక్ నియంత్రణ గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా నిమజ్జన పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని కలెక్టర్ కోరారు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ రెవెన్యూ మున్సిపల్ విద్యుత్ వైద్య అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు

నిమజ్జనం రోజున ఊరేగింపు కార్యక్రమం చివరి పూజా కార్యక్రమాలను సూర్యాస్తమయం కంటే ముందే సాయంత్రం ప్రారంభించేలా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని కోరారు

విగ్రహాల తరలింపు వాహనాలను ముందుగానే బుక్ చేసుకోవడంతో పాటు విగ్రహం తరలించే రూట్ మ్యాప్‌ను ముందుగానే ఫైనల్ చేసుకోవాలని సూచించారు మున్సిపల్ అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన రూట్ మ్యాప్‌ను ఖరారు చేయాలన్నారు ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు వినాయక మండపాల సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు ఉంటే మద్యం విక్రయాలను నియంత్రించాలని బెల్ట్ షాపుల సమాచారాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే పోలీసులకు అందించాలని ఆదేశించారు నిమజ్జన పాయింట్ల వద్ద సమృద్ధిగా తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్టీసీ నుంచి అవసరమైన డ్రైవర్లు మెకానిక్‌లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనం నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను శాంతియుతంగా విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ్ గౌడ్ అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఆర్డీవోలు డిఎస్పి లు జిల్లా అధికారులు పుర ప్రముఖులు పీస్ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నూతన సీసీ రోడ్డు ప్రారంభం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ 2వ వార్డులో ఇటీవల నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఇన్చార్జి కమిషనర్ అరుణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ స్థానిక వార్డు కౌన్సిలర్ మసీద్ వాసిద్ నాయకులు రిజ్వాన్ పాషా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎంఏ నయీమ్ నాయకులు నజ్జు ఏతిరాజం నర్సయ్య కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా దెబ్బేట చంద్రకళ

పెద్దపల్లి, సెప్టెంబర్ 09 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ,పేద, బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధనలోనూ నిరంతరం ముందుండి పోరాడిన ప్రముఖ ఉద్యమ కళాకారిణి, దళిత రత్న.అవార్డు గ్రహీత పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన దెబ్బేట చంద్రకళ ను దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర దళిత మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రమౌళి మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం,దళిత,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం చంద్రకళ సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,జాంబవ,అరుంధతి వంటి మహనీయుల ఆలోచనా విధానాన్ని,ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో దళిత మహిళల హక్కుల పరిరక్షణకు,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జేఏసీ రాష్ట్ర నాయకత్వానికి,నిరంతరం తనకు సహకరిస్తున్న సహచరులకు, మద్దతుదారులకు చంద్రకళ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, మహిళల సమస్యల పరిష్కారం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడుతానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.దెబ్బేట చంద్రకళ నియామకం పట్ల పలువురు దళిత,బహుజన సంఘాల నాయకులు, ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రకళ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట విజయవంతం

దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నివర్గాలను మోసం చేసిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, BRS నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల అమలు వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు BRS పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "పోరుబాట" కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు స్కూటీ, రైతులకు అనేక హామీలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మి తదితర పథకాల విషయంలో ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఆరు గ్యారంటీలు – 420 హామీలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. వెయ్యి రోజుల పాలనలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, మౌలిక వసతులు వంటి స్థానిక సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. BRS ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళల సమస్యలు, రైతుల సమస్యలు, విద్యార్థులు–యువత సమస్యలు, ఆరు గ్యారంటీల వైఫల్యం, స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య సమస్యలు, ఎన్నికల హామీల అమలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే BRS పోరుబాట ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రజల పక్షాన BRS నిరంతరం పోరాటం చేస్తుందని, హామీల అమలు జరిగే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల హామీలను గుర్తు చేసుకోవాలని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో BRS ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలను చేపడతామని మనోహర్ రెడ్డి హెచ్చరించారు. వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు BRS శ్రేణులు ఐక్యంగా పనిచేశాయని, పోరుబాట కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగుతుందని, BRS ప్రజల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనకు 420 హామీల అమలులో జరుగుతున్న జాప్యం, ఆరు గ్యారెంటీల విస్మరణ పై అంబేద్కర్ విగ్రహానికి ఈ సందర్భంగా దాసరి మనవరెడ్డి పత్రం సమర్పించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో అనామలీస్ నో మ్యాపింగ్ ఓటర్లపై పకడ్బందీగా విచారణ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్ నో మ్యాపింగ్ ఓటర్ల కేసులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పకడ్బందీగా హియరింగ్ నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై సంబంధిత ఈఆర్ఓ లు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు ఓటర్ల వివరాల పరిశీలన సందర్భంగా గుర్తించిన అనామలీస్ నో మ్యాపింగ్ కేసులను పూర్తి స్థాయిలో పరిశీలించి సంబంధిత ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి కేసుకు సంబంధించి నిర్దేశిత విధివిధానాల ప్రకారం హియరింగ్ నిర్వహించాలని హియరింగ్ సమయంలో ఓటర్లు సమర్పించే ఆధారాలు వివరాలను సమగ్రంగా పరిశీలించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగించబడకుండా అదే సమయంలో అర్హత లేని లేదా తప్పులున్న నమోదులు కొనసాగకుండా చట్టబద్ధమైన విధానంలో పూర్తి పారదర్శకతతో సర్ ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు సర్ ప్రక్రియలో ప్రతి దశను పకడ్బందీగా పూర్తి చేయడంతో పాటు నోటీసుల జారీ హియరింగ్స్ నిర్వహణ ఓటర్లు సమర్పించిన

ఆధారాల పరిశీలన తీసుకున్న నిర్ణయాలు తదితర వివరాలను నిర్దేశిత విధానం ప్రకారం నమోదు చేయాలని ఈఆర్ఓ లు ఏఈఆర్ఓ లకు సూచించారు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి కేసును జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో సర్ ప్రక్రియ సజావుగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి నరసింహ రావు తహసీల్దార్ లు మున్సిపల్ కమిషనర్ లు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధూకర్ పరామర్శ

మంథని, సెప్టెంబర్ 8: వుదయం ప్రతినిధి

మంథని మండలం ఉప్పట్ల గ్రామానికి చెందిన మున్నగీ రాఘవరెడ్డి మృతిచెందడంతో ఆయన పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఖానాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాసాని శ్రీకాంత్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల

కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి

500 మంది మహిళలతో బీఆర్ఎస్ భారీ నిరసన

వేములవాడ, సెప్టెంబరు 08 (వుదయం ప్రతినిధి) :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. కాంగ్రెస్ పాలనకు ప్రజలే చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు.ప్రజా సమస్యలను ప్రశ్నించేందుకు,ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు నల్లచొక్కాలతో అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు గర్హనీయమన్నారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు.500 మంది మహిళలతో ర్యాలీ: ఘటనకు నిరసనగా వేములవాడలో సుమారు 500 మంది మహిళలతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లు, పట్టణ పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులతో కలిసి పద్మశాలి భవన్ నుంచి మెయిన్‌రోడ్, ఆలయ పురవీధుల మీదుగా ర్యాలీ సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపితే అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. ప్రజల గొంతును ఎవరూ అణచివేయలేరన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ప్రజల పక్షాన మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారని చల్మెడ స్పష్టం చేశారు. ర్యాలీలో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు,గోలి మహేష్, నాయకులు మాదాడి గజనందరావు,గూడూరు మధు, కందుల క్రాంతికుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు
- ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి.. ఓవర్‌లోడ్‌కు అనుమతించవద్దు
- ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లులకు మ్యాపింగ్, రవాణా, హమాలీలు, గోదాముల లభ్యత, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, నాణ్యత ధ్రువీకరణ, బోనస్, చెల్లింపులు, ఏఐ సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ధాన్యం రవాణాకు ఏర్పాటు చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వాహనం కదలికలను క్రమం తప్పకుండా ట్రాక్ చేయాలని, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రవాణా అవసరాల కోసం మాత్రమే ఆ వాహనాలను వినియోగించాలని ఆదేశించారు. వాహనాలను ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ధాన్యం రవాణా చేసే వాహనాల్లో అధిక లోడును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని, నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సీజన్‌లో హమాలీల సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ప్రతి రైస్ మిల్లుకు అవసరమైన సంఖ్యలో హమాలీలను ముందుగానే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి, లోడింగ్, అన్‌లోడింగ్ తదితర ప్రక్రియలకు అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మాయిశ్చర్ మీటర్లు, ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లోని తూకం యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో మెట్రాలజీ శాఖ అధికారులు ముందుగానే తనిఖీ చేసి ధ్రువీకరించాలని ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రతిపాదించాలని సూచించారు. ప్రతిపాదించిన ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించి, కొనుగోలు కేంద్రాల వారీగా మిల్లులకు అవసరమైన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కేటాయింపులకు సంబంధించి మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసారి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగించనున్నామని, కొనుగోలు కేంద్రాల నుంచి అప్‌లోడ్ చేసే ఫొటోలు, వివరాలను సాంకేతికత ద్వారా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. పాత ఫొటోలను అప్‌లోడ్ చేసి ప్రస్తుత పరిస్థితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసినా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తాజా ఫొటోలు, వివరాలను మాత్రమే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు,

ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత సీజన్‌లో చెల్లింపులకు సంబంధించి కొన్ని సమస్యలు ఎదురైనందున, ఈ సీజన్‌లో అవి పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఈ సీజన్ ధాన్యం నిల్వకు కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల గోదాం స్థలాన్ని ముందుగానే గుర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న గోదాముల స్థలాన్ని కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు కేటాయించకూడదని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాం సామర్థ్యాన్ని ముందుగానే గుర్తించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 1, 2026న గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించనున్నారని తెలిపారు. అదే రోజు నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నందున జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచే పనిచేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలోజిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, రవాణా కాంట్రాక్టర్లు , సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమీపంలో మురికి గుంత.. చిన్నారుల ఆరోగ్యంపై ఆందోళన

ముత్తారం సెప్టెంబర్ 08(వుదయం ప్రతినిధి):

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం సమీపంలో ఏర్పడిన మురికి గుంత చిన్నారుల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధికి అధికార అండదండలు ఉండటంతో తన ఇంటి పరిసర ప్రాంతం నుంచి మురుగు నీటిని బహిరంగంగా వదులుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.దీంతో అంగన్వాడీ పాఠశాల సమీపంలో మురికి నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు పెరిగే పరిస్థితి నెలకొంది.అంగన్వాడీ కేంద్రంలో రోజూ చిన్నారులు ఉండే విషయం తెలిసినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.మురుగు నీటి వల్ల డెంగ్యూ,మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,ముఖ్యంగా పసిపిల్లలు రోగాల బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.సమస్య తీవ్రతను గుర్తించి మురికి గుంతను వెంటనే తొలగించి మురుగు నీటి పారుదల కోసం శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఏదైనా అంటువ్యాధులు ప్రబలితే దానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు.గ్రామంలోని చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గణేశ్ ఉత్సవాలకు పటిష్ఠ భద్రత!

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

వేములవాడ సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి) :

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కోరారు. వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్‌హాల్‌లో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.గత ఏడాది నిమజ్జనం సందర్భంగా జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించారని, నిబంధనలు ఉల్లంఘించి ఇబ్బందులకు కారణమైన వారిపై 8 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు, అలాగే జిల్లాలోని ప్రతి గణేశ్ మండప నిర్వాహకుడు 'గణేశ్ పోర్టల్–2026'లో మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రజా రవాణా, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని మండపాలను జియో ట్యాగింగ్ చేసి టీజీ–కాప్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు.

దళిత వ్యతిరేకి కల్వకుంట్ల కుటుంబం

విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్వకుంట్ల కుటుంబం దళితుల వ్యతిరేకులని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు సోమవారం హైదరాబాదు లో ఎమ్మెల్సీ తాతా మధు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు నయీమ్ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్షి నారాయణ వాసీద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎంఏ నయీమ్ నాయకులు రిజ్వన్ పాషా శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ధర్మకర్తల మండల అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య కో ఆప్షన్ సభ్యులు బొద్దరి సతీష్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందచారి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి నాయకులు భూమయ్య నజ్జు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- యూపీహెచ్‌సీ ఏఎన్ఎంలకు ట్యాబ్‌ల పంపిణీ చేసిన కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యూపీహెచ్‌సీ)లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆన్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాల నమోదును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లాలోని యూపీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మంగళవారం సమగ్రత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ ఆన్‌లైన్ కార్యక్రమాలు, సేవల వివరాలు, గర్భిణీల నమోదు, టీకాల వివరాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాల పురోగతి తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి ఈ ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఆరోగ్య శాఖ కార్యక్రమాల అమలును వేగవంతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు సేకరించే ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. డేటా నమోదులో వేగంతో పాటు ఖచ్చితత్వానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు, టీకాల కార్యక్రమాలు, కుటుంబ సంక్షేమం, ప్రజారోగ్య కార్యక్రమాలు తదితర సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వై. పవిత్ర, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, యూపీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, తదితరులు, పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వానికి 'చావు డప్పు' నిరసన

పెద్దపల్లి సెప్టెంబరు 08 (వుదయం ప్రతినిధి)

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట భారతీయ జనతా యువమోర్చా నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ర్యాలీ'చావు డప్పు' నిరసన మరియు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేయడం జరిగినది. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువమోర్చా నాయకులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. యువమోర్చా నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ 'చావు డప్పు' కొట్టి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నప్పటికీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యువమోర్చా నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత విద్యపై ప్రభావం పడకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, ఒల్లే తిరుపతి,ఈర్ల శంకర్, కావేటి రాజగోపాల్, bjym రాష్ట్ర నాయకులు ఉప్పు కిరణ్ రాజమహంత,పట్టణ ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్ బోలవేన సురేందర్, గాదాసి సతీష్, బొడ్డుపల్లి కుమార్, సబ్బు మల్లయ్య, పడాల శ్రీనివాస్ గౌడ్ వీరేశం గౌడ్ గడ్డం అనిల్, సుంకనపల్లి ఆంజనేయులు ఇంజపురి సోనీ పెద్దపల్లి యువమోర్చా నాయకులు కుశానపల్లి మధుకరన్ కుక్క అంజి, పెద్దపల్లి మండల యువమోర్చా అధ్యక్షులు రెడ్ల వేణు కాల్వ శ్రీరాంపూర్ మండల యువమోర్చా అధ్యక్షులు దిలీప్ ఓదెల యువమోర్చా నాయకులు శాతల్లా కుమార్ సిలారపు మహేష్ కలవెల్లి నవీన్ ,మంద దేవరాజ్ పంది సాయి కుమార్ ,నూతి విరాట్ తుడి అఖిల్, లక్ష్మణ్ అఖిల్ ,తిప్పని నరేశ్ భాకం రాజు పూరెల్ల అభి ఓర్పుల రాజేశ్,హరీష్, నరేశ్, కళ్యాణ్,గుమ్మడి నరేష్ ,మోధుంపల్లి కళ్యాణ్, శంబోజు కల్యాణ్,కుందేళ్ళ శ్రీనివాస్,సంఘం వంశీ,జెట్టి రాకేష్,అలవేని జశ్వంత్, సంగం అభిషేక్,పుల్ల పరుశురాం, జాజి రాకేష్,వినోద్, హరీష్, పవన్, సందీప్, సుశాంత్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ కు సద్వినియోగం చేసుకోండి

జగిత్యాల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఢిల్లీ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ హైదరాబాద్ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జగిత్యాల ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని కోర్టులలో తేదీ 12 9 2026 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు సివిల్ దావాలు కుటుంబ తగాదాలకు సంబందించిన కేసులు చెక్కు బౌన్స్ కేసులు మోటార్ వెహికల్ చట్టం కు సంబందించిన కేసులు బ్యాంకు కేసులు చిట్ ఫండ్ కేసులను ఇరు పక్షాల సమ్మతితో పరిష్కరించబడును కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తేదీ 12 9 2026 న జాతీయ లోక్ అదాలత్ లో మీ యొక్క కేసులను పరిష్కరించుకోగలరని కోరుతున్నాం.



ఎలిగేడు మండల యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం!

పెద్దపల్లి

సెప్టెంబరు 08 (వుదయం ప్రతినిధి)

ఈరోజు అఖిలభారత యాదవ మహాసభ పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్ గారు మరియు జాతీయ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గంట రాములు యాదవ్ గారు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పెగడ రమేష్ యాదవ్ గారు వివిధ మండలాల సర్పంచులు మరియు ఎలిగేడు మండల సర్పంచులు అన్ని గ్రామాల కుల బాంధవుల సమక్షంలో నిర్వహించినటువంటి ఎలిగేడు మండల అఖిల భారత యాదవ ఎలిగేడు మండల కమిటీ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలు అధ్యక్షులు మారం కొమురయ్య యాదవ్ దూళికట్ట ఉపాధ్యక్షులు బోయిని సతీష్ ఎలిగేడు చందన వేణి నరేష్ రావులపల్లి మారం మల్లేష్ దూళికట్ట ప్రధాన కార్యదర్శిగా జక్కుల దేవేందర్ శివ పల్లి కార్యదర్శులుగా చౌదరి తిరుపతి దూళికట్ట బాబు సమ్మయ్య ఎలిగాడు తంగెళ్ల శ్రీనివాస్ నరసాపూర్ మెండ ఐలయ్య దూలికట్ట మదరవేణి శ్రీనివాస్ నర్సాపూర్ కోశాధికారిగా మారం సతీష్ ముప్పిరి తోట కార్యవర్గ సభ్యులుగా మండల తిరుపతి ఎలిగేడు సదన వేణి తిరుపతి ముప్పిరి తోట బండి కొమురయ్య రాములపల్లి యూత్ అధ్యక్షులుగా మదరవేణి రాకేష్ నర్సాపూర్ ఉపాధ్యక్షులుగా నక్క కార్తీక్ నారాయణ పల్లి గార్లను ఈరోజు ఎలిగేడు మండలంలో అఖిల భారత యాదవ నాయకులు కుల బాంధవులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం...

కోరుట్ల సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం సాతారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు స్థానిక సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ తో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అత్యధిక ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని స్వయంగా క్రీడాకారుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెస్సి తొ ఫుట్బాల్ ఆడిన విషయాన్ని గుర్తు చేశారు.

అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభిస్తూ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు మంగళవారం కబడ్డీ ఖో ఖో పోటీలు నిర్వహించారు ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ మండల విద్యాధికారి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తాతా మధు అనుచిత వ్యాఖ

టీఎంజేఫ్ 3వ రాష్ట్ర మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

"కరపత్రం ఆవిష్కరించిన జహీరాబాద్ సీఐ రవి కుమార్ "
* "కోహీర్ ఎస్ నరేష్. పత్రిక విలేకరులు"

కోహీర్
సెప్టెంబర్ 8 (వుదయం ప్రతినిధి)

హైదరాబాద్‌లో ఈ నెల 12న జరగనున్న తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఎఫ్) 3వ రాష్ట్ర మహాసభల ప్రచార కరపత్రాలను కోహీర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం అట్టహాసంగా ఆవిష్కరించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, వ్యవస్థాపకులు బూర్గుల నరేందర్ మాదిగ పిలుపు మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జహీరాబాద్ సీఐ రవి కుమార్, ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా రాష్ట్ర నాయకులు చెల్మెడ అనిల్‌కుమార్, యం.సుధాకర్ ఆధ్వర్యంలో ఈ ప్రచార ప్రతిపత్రాలను విడుదల చేశారు.జర్నలిజం రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా టీఎంజేఎఫ్ పని చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు మీడియాలో సరైన ప్రాతినిధ్యం దక్కాలని, వారి గొంతుకను బలంగా వినిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు.జనం కోసం జర్నలిజం, ప్రజల స్వేచ్ఛాయుత గొంతుక, జర్నలిస్టుల కలానికి రక్షణ మరియు మీడియాలో సామాజిక సమానత్వం సాధించడమే ఫోరం లక్ష్యం.జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడేందుకు ఈ మహాసభలు ఒక ప్రధాన వేదికగా నిలవనున్నాయి.వార్తా సేకరణలో మరియు పత్రికా రంగంలో వెనుకబడిన వర్గాల ప్రతినిధులకు తగిన ప్రాధాన్యత లభించేలా టీఎంజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుంది.ఈ నెల 12న హైదరాబాద్ వేదికగా జరిగే ఈ మహాసభలను జర్నలిస్టులు, మాదిగ సమాజ ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

శిశు మరణాల నివారణే లక్ష్యం.. ప్రతి కేసుపై లోతైన విశ్లేషణ

గద్వాల, సెప్టెంబర్ 08
(వుదయం కరస్పాండెంట్)

జిల్లాలో శిశు మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సంధ్యా కిరణ్మయి అధికారులను ఆదేశించారు. జిల్లాలో నమోదైన శిశు మరణాలపై డి ఎమ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. అస్గర్ అలీ పర్యవేక్షణలో ఈ సమీక్ష కొనసాగింది. ప్రతి శిశు మరణాన్ని కేసు వారీగా పరిశీలించి, వైద్య, సామాజిక, కుటుంబ, గర్భధారణ, ప్రసవ, ప్రసవానంతర కారణాలను లోతుగా విశ్లేషించారు. గర్భిణులకు అందుతున్న ఏఎన్సి సేవలు, ప్రమాద గర్భిణుల ముందస్తు గుర్తింపు, సకాలంలో రిఫరల్, ప్రసవ సమయంలో అత్యవసర వైద్య సేవలు, నవజాత శిశు సంరక్షణ తదితర అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు.ప్రమాద గర్భిణులను ముందుగానే గుర్తించి, నిర్ణీత సమయంలో ఏఎన్సీ పరీక్షలు నిర్వహించాలని, రక్తహీనతను గుర్తించి తగిన చికిత్స అందించాలని సూచించారు. ప్రమాద పరిస్థితుల్లో ఉన్న గర్భిణులను ఎలాంటి జాప్యం లేకుండా ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా శిశువుల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పాలు తాగకపోవడం, జ్వరం, శరీరం చల్లబడటం, మూర్ఛలు, నీరసం, అధిక పసుపుదనం వంటి ప్రమాద సంకేతాలను తల్లిదండ్రులు, ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎమ్ లు సకాలంలో గుర్తించి వెంటనే వైద్య సేవలు అందేలా చూడాలని తెలిపారు.“ప్రతి శిశువు ప్రాణం ఎంతో విలువైనది.ఒక్క శిశు మరణం కూడా పునరావృతం కాకుండా క్షేత్రస్థాయి నుంచే నివారణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలి. ప్రతి కేసులోని లోపాలను గుర్తించి సరిదిద్దుతూ శిశు మరణాల నివారణకు సమష్టిగా కృషి చేయాలి” అని డా. సంధ్యా కిరణ్మయి పేర్కొన్నారు. ఈసమావేశంలో వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏ ఎన్ ఎమ్ లు, ప్రోగ్రాం అధికారులు డా. ప్రసూన రాణి, డా. రాజు, ఎస్ఓ తిరుమల్ రెడ్డి, డి పి హెచ్ ఎన్ ఓ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయానికి జిరాక్స్ ప్రింటర్ అందజేత

మెదక్ జిల్లా వుదయం

నిజాంపేటమండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ మంగళవారం నిజాంపేట తాహసిల్దార్ కార్యాలయానికి జిరాక్స్ ప్రింటర్‌ను అందజేశారు. కార్యాలయ కార్యకలాపాలకు ఉపయోగపడేలా ఈ ప్రింటర్‌ను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్,స్వామి సయ్యద్,తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం..

మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ హైస్కూల్‌లో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్, కోకో, కబడ్డీ తదితర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని, మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ నరేందర్,ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, పీఈటీ ప్రవీణ్, సీఆర్పీ రాజు, వార్డు సభ్యుడు దుర్గయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలు - కఠిన నిబంధనలు

బిజినపల్లి
సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని బిజినేపల్లి ఎస్ఐ శంషుద్దీన్ సూచించారు.మంగళవారం బిజినేపల్లి పోలీస్ స్టేషన్ లో మండలంలోని సర్పంచులు, ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులతో ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వహణతో పాటు ఉత్సవాల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.అనుమతులు తప్పనిసరి: గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే ముందు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని, మండపాల వల్ల ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్ కు, అత్యవసర వాహనాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైరింగ్, మండపాల నిర్మాణంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజేలను నిర్దేశిత నిబంధనలు, సమయ పరిమితులకు లోబడి మాత్రమే వినియోగించాలని తెలిపారు.మండపాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలని, ఎలాంటి వివాదాస్పద, రెచ్చగొట్టే లేదా చట్టవిరుద్ధ కార్యక్రమాలకు అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకుని ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. మండలంలోని సర్పంచులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

* ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు

వుదయం,
అక్బర్‌పేట-భూంపల్లి (సెప్టెంబర్ 8)

మండలంలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అధికారులను ఆదేశించారు. అక్బర్‌పేటభూంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమర్పించారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై ఎంపీ సమీక్షించారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులను VBG RAM G ద్వారా చేపట్టాలని ఎంపీ సూచించారు. అలాగే జలసిరి కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ భవనాలకు సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులకు సూచించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మిరుదొడ్డి సంయుక్త శ్రీధర్, వ్యవసాయ శాఖ ఏడీ మల్లయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి చందన, డీఈ (పంచాయతీరాజ్) విజయ్ ప్రకాష్, మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి

తాండూర్,
సెప్టెంబర్ 8వుదయం ప్రతినిధి

రాజకీయ విమర్శలు చేసుకోవడంలో తప్పులేదని, అయితే వ్యక్తిగత స్థాయిలో హద్దులు దాటి మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరణాన్ని కోరుకునేలా కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం తాండూర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శ్రీశైల్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా మరణాన్ని కోరుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని శ్రీశైల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్‌పై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు శ్రీశైల్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌ను అవమానించే వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులు సహించబోవని, ప్రజాస్వామ్య పద్ధతిలో వాటిని గట్టిగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.కేసీఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, బషీరాబాద్, పెద్దేముల్ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, సీనియర్ నాయకులు, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం

కల్వకుర్తి,
సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి):

కల్వకుర్తి పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతమైంది.మంగళవారం కందూరి కంటి వైద్యశాల చైర్మన్ డాక్టర్ దామోదర్ రెడ్డి 79వ జన్మదినం సందర్భంగా మేడికవర్ హాస్పిటల్ సహకారంతో దామోదర్ రెడ్డి ప్రశాంత్ క్లినిక్ లో శిబిరాన్ని క్యాంప్ చైర్మన్ వెంకటరెడ్డి ప్రారంభించారు. క్యాంప్ కోచైర్మన్ సంపత్ కుమార్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు.గుండె వైద్య నిపుణులు డాక్టర్ లోకనాథ్,డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.
డాక్టర్ లోకనాథ్ మాట్లాడుతూ దాదాపు 430 మందికి ఉచితంగా గుండె పరీక్షలు చేశామని తెలిపారు. వారిలో 296 మందికి 2D ఎకో, 340 మందికి ఈసీజీ, 328 మందికి మాస్టర్ చెకప్ తో పాటు రక్త పరీక్షలు, 128 మందికి చక్కెర వ్యాధి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రజల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించి సకాలంలో వైద్య సలహాలు అందించడమే లక్ష్యంగా శిబిరం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షుడు లయన్ అంగలి బాలకృష్ణ, సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ లయన్ గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.లయన్ సభ్యులు లక్ష్మారెడ్డి, ఓంకారం, బావండ్ల వెంకటేష్, బండెల రామచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, పాండు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జూలూరి లింగయ్య, కె. రామ్ రెడ్డి, వెంకటస్వామి, సుధీర్ రెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, రవీందర్ రెడ్డి, మదన్ గౌడ్, శివరామ్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయిజలో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి

అయిజ,
సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి)

గద్వాల జిల్లా అయిజ పట్టణంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని కంపాటి భగత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ పి. చంద్రశేఖర్ రావు, ఎస్ఐ గురుస్వామికి వినతిపత్రాలు అందజేశారు.నర్సప్ప గుడి సర్కిల్, తెలంగాణ చౌరస్తా, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్ తదితర ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రోడ్ మార్కింగ్‌లు, వీధి దీపాలు, CCTVలు ఏర్పాటు చేయాలని కోరారు. అతివేగ వాహనాలపై చర్యలు తీసుకుని, ప్రమాదకర ప్రాంతాలను అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని సూచించారు. 14 రోజుల్లో చర్యలు చేపట్టకపోతే ప్రజలతో కలిసి శాంతియుత ఆందోళన చేపడతామని భగత్ రెడ్డి హెచ్చరించారు.

అక్షరాస్యతతోనే సాధికారత

ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలి
జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట
సెప్టెంబర్ 8(వుదయం ప్రతినిధి)

అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం మాత్రమే కాదని, అది వ్యక్తి జీవితాన్ని మార్చే శక్తి అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన అక్షరాస్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సత్య నారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువు మనిషికి జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వావలంబనను అందిస్తుందని తెలిపారు.నారాయణపేట జిల్లాలో అక్షరాస్యత శాతం 49.93 శాతం మాత్రమే ఉందని, పురుషుల అక్షరాస్యత 60.32 శాతం కాగా, మహిళల అక్షరాస్యత 39.72 శాతంగా ఉందని కలెక్టర్ తెలిపారు. మహిళల అక్షరాస్యతలో ఉన్న అంతరాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు.మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సహకారంతో మహిళలనుఅక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గుర్తించి నఅభ్యాసకులందరినీ సెప్టెంబర్‌లో నిర్వహించనున్న ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి / ఎన్ ఐ వో ఎస్ పరీక్షకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, స్వయం సహాయక సంఘాలు, వాలంటీర్లు, ప్రజలు సమన్వయంతో పనిచేసి అక్షరాస్యత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రతి ఒక్కరు చదువుకోవాలి...ప్రతి మహిళ అక్షరాస్యురాలు కావాలి ప్రతి గ్రామం సంపూర్ణ అక్షరాస్యత వైపు అడుగులు వేయాలి. చదువు ఉంటేనే అభివృద్ధి అక్షరాస్యత ఉంటేనే సాధికారత" అని కలెక్టర్ పేర్కొన్నారు.నారాయణపేట జిల్లాను అక్షరాస్యతలో ముందంజలో నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజు, డీఆర్డీవో వెంకట్రాములు, డీపీ ఆర్ వో రషీద్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎంఈవో బాలాజీ, ఉల్లాస్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ రఘునాథ్, శివకుమార్, ఏ పీ ఎం నారాయణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

తెలంగాణ కళాశాలలో అక్షరాస్యత దినోత్సవం

తాండూర్
సెప్టెంబర్ 08 వుదయం ప్రతినిధి

అక్షరాస్యత ప్రతి ఒక్కరి హక్కు అని, చదువుతోనే సమాజంలో వెలుగులు నిండుతాయని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం జినుగుర్తి ఎక్స్ రోడ్ సమీపంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో 'జాతీయ అక్షరాస్యత దినోత్సవం' పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల సమీపంలో భారీ మానవహారం చేపట్టారు. "అక్షరాస్యత సాధిద్దాం ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ: సమాజంలో అజ్ఞానాన్ని పారదోలి, చైతన్యాన్ని నింపడానికి అక్షరాస్యత అత్యంత కీలకమైన సాధనం. విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో ఇతరులకు కూడా చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పాలి.ప్రతి ఒక్కరూ అక్షరాస్యులైనప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. అనంతరం విద్యార్థులకు అక్షరాస్యత విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ నెల్లి గ్రామ సర్పంచ్ గోపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు,సతీష్ నిశాంత్ ఆంజనేయులు ఆంజనేయులు రాణి,నరేష్, పాల్గొన్నారు

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం

* తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి
* బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం

దౌల్తాబాద్
సెప్టెంబర్ 08(వుదయం):

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పీఠం గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన తాత మధుపై సభా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనదని, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ సభాపతి పీఠాన్ని ప్రతి ప్రజాప్రతినిధి గౌరవించాల్సిన బాధ్యత ఉందని రామచంద్రం అన్నారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, వ్యక్తిగతంగా అవమానించేలా వ్యాఖ్యలు చేయడం శాసనసభ సంప్రదాయాలకు, సభా మర్యాదలకు విరుద్ధమని పేర్కొన్నారు.తాత మధు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను పరిశీలించి, సభా నియమావళిని ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే సస్పెన్షన్‌తో పాటు నిబంధనల ప్రకారం బర్తరఫ్ చర్యలను కూడా పరిశీలించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలు, శాసనసభ సంప్రదాయాలు, స్పీకర్ పీఠం గౌరవాన్ని కాపాడేందుకు ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రామచంద్రం సూచించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చింతల విజయ వెంకట్రాంరెడ్డి.....

వుదయం న్యూస్
శివ్వంపేట సెప్టెంబర్ 8....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని కొంతన్ పల్లి గ్రామంలో నిన్న సాయంత్రం గ్రామానికి చెందిన సారశాంతాబాయి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు చింతల విజయ వెంకట్రామిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి మరో ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సంతోష్‌కుమార్. యాదగిరి. శంకర్. రమేష్. వెంకటేశం. నాగరాజు. భూమాలింగం. తదితరులు పాల్గొన్నారు.